01ATP08F_01ATP08F.qxd 08-12-2023 PM 11:03 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 09 డిసెంబర్ 2023 పేజీలు : 04

పివికెకెలో ఘనంగా ప్రారంభమైన స్పోర్ట్టెక్-2కె 23

స్పోర్ట్ టెక్- 2కెను ప్రారంభిస్తున్న పల్లె కిషోర్, నరసింహారెడ్డి, సాంస్కృతిక కార్యక్రమాలు చేపడుతున్న విద్యార్థులు

ప్రారంభ సమావేశంలో మాట్లాడు తున్న ఛైర్మన్ పల్లె కిషోర్ , 2కె రన్ చేపడుతున్న విద్యార్థులు

అనంతపురం, డిసెంబరు 8, ప్రభాతవార్త ప్రతినిధి

అనంతపురంలోని పివికెకె ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు జరగనున్న ఇంటర్ కళాశాలల క్రీడా పోటీలు స్పోర్ట్ టెక్ -2కె 23 పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా జిల్లా క్రీడా అభివృద్ధి శాఖ అధికారి నరసింహారెడ్డి, విశ్రాంత క్రీడా అధికారి జి.వెంకటరమణలు హాజరయ్యారు. ఈ కార్యక్ర మానికి అధ్యక్షత వహించిన శ్రీ బాలాజీ విద్యా సంస్థల ఛైర్మన్ కిషోర్ మాట్లా డుతూ కళాశాలలో విద్యతో పాటు క్రీడలు కూడా అంతర్భాగమని అన్నారు. అందుకుగాను అంతర్జాతీయ స్థాయిలో కళాశాలలు క్రీడా ప్రాంగణా లు అభివృద్ధి పరిచామని అన్నారు. కళాశాల విద్యార్థిని విద్యార్థులెందరో జెఎన్టియు బృందాలలో ప్రాతినిధ్యం వహించడం గర్వకారణమని అన్నారు. ప్రతి సంవత్సరం విధిగా శ్రీ బాలాజీ విద్యా సంస్థల ఇంటర్ కళాశాలల మధ్య క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, బాస్కెట్ బాల్, హైజంప్, లాంగ్ జంప్, లాంటి ఎన్నో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని అన్నారు. నితరం సాధనతోనే క్రీడలలో విజయం సాధిస్తున్నామని అన్నారు. క్రీడా అభివృద్ధి శాఖ అధికారి నరసింహారెడ్డి మాట్లాడుతూ పివికెకె ఇంజినీరింగ్ కళాశాలలో ఇంత ఘనంగా జూనియర్ కళాశాల విద్యార్థులకు క్రీడలు నిర్వహించడం ఎంతో సంతోషించదగ్గ విషయ మన్నారు. శారీరక దృఢత్వంతో పాటు మాన సిక ఉల్లాసానికి ఎంతగానో తోడ్పడే ఇలాంటి కార్యక్రమాలను మరింతగా నిర్వహించి విద్యార్థులలో క్రీడా స్ఫూర్తిని నింపాలన్నారు. మూడు రోజుల పాటు నిర్వహించే ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కళాశాల కోశాధికారి పల్లె సింధూర, రిటైర్డ్ కేరళ డిజిపి శంకర్‌రెడ్డి, యజమాన్య ప్రతినిధి శ్రీకాంత్‌రెడ్డి, ప్రిన్సిపాల్ బండి రమేష్‌బాబు, డీన్ సంతోష్ కుమార్‌రెడ్డి, బ ఆలాజీ ఎంబిఎ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టరు సుబ్బారావు, పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డాక్టరు వైభవ్ తదితరులు పాల్గొన్నారు.

అశ్రునయనాల మధ్య ఎమ్మెల్సీ సతీమణి ఉమాదేవమ్మ అంత్యక్రియలు

- నివాళులర్పించిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, నాయకులు
- జనసంద్రం మధ్య కొనకొండ్ల గ్రామంలో పూర్తి అయిన అంత్యక్రియలు

వై.ఉమాదేవమ్మ భౌతిక కాయంవద్ద నివాళులర్పిస్తున్న మంత్రి గుమ్మనూరు జయరాం, నివాళులర్పిస్తున్న ఏఐసీసీ సభ్యులు ఎన్.రఘువీరారెడ్డి

ఉరవకొండ, డిసెంబర్ 8 ప్రభాతవార్త

ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్ వై.శివరామిరెడ్డి సతీ మణి వై.ఉమాదేవమ్మ అంత్యక్రి యలు శుక్రవారం మధ్యాన్నం వజ్రక రూరు మండలం కొనకొండ్ల గ్రామంలో అభిమానుల అశ్రునయనాల మధ్య జరి గాయి. అనారోగ్యానికి గురై గురువారం ఉదయం హైదరాబాద్‌లోని ఒక ప్రైవే టు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆమె కన్నుమూసిన విషయం తెలిసిందే. వై.ఉమాదేవమ్మ భౌతికకాయాన్ని గురువారం రాత్రి ఎమ్మెల్సీ స్వ గ్రామమైన కొనకొండ్లలోని స్వగృహానికి తరలించారు. వై.ఉమాదేవమ్మను చివరిచూపు చూడటానికిగాను ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, యువనేత వై.భీమ రెడ్డి అభిమా నులు నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుండి పెద్దసంఖ్యలో తరలివచ్చి కన్నీటి పర్యంతమై అంతిమ యాత్రలో పాల్గొన్నారు. గురువారం రాత్రి రాష్ట్ర మంత్రి గుమ్మనూరు జయ రాం, ఎమ్మె ల్యే పయ్యావుల కేశవ్, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి తదితరులు వై.ఉమా దేవమ్మ భౌతికకాయన్ని సందర్శి ంచుకొని నివాళులర్పించారు. శుక్రవారం మంత్రి ఉషశ్రీ చరణ్, ఎంపీలు తలారి రంగయ్య, గోరంట్ల మాధవ్, అనం తపురం, కర్నూల్ జిల్లా ల ఎమ్మె ల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, కాపు రామచంద్రారెడ్డి, సిద్దారెడ్డి, శ్రీధర్‌రె డ్డి, ఎస్వీ మోహన్‌రెడ్డి, కాపలి ఎమ్మెల్యే రామ్‌రెడ్డి, ప్రతాపరెడ్డి, ఎమ్మెల్సీ మెట్టు గోవిందరెడ్డి, జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజ మ్మ, ఏఐసీసీ సభ్యులు ఎన్.రఘు వీరారెడ్డి, మాజీ మ ంత్రి పల్లె రఘు నాథరెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆర్.జితేం ద్రగౌడ్, వైసీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, జెడ్పీ మాజీ ఛైర్‌పర్సన్ తోపుదుర్తి కవిత, రాకెట్ల వై.మధు సూదన్‌రెడ్డి తదితరులు నివాళులర్పించారు. పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డితో మా ట్లాడుతున్న మంత్రి ఉషశ్రీ చరణ్, తల్లి పార్థీవ దేహంవద్ద అంత్యక్రియలు నిర్వహిస్తున్న తనయుడు వై.భీమరెడ్డి

పచ్చ పత్రికలే ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకమన్నట్లు సృష్టిస్తున్నాయి

- ప్రజల్లో సీఎం జగన్ పై అనూహ్యస్పందన - ఎమ్మెల్యే శంకరనారాయణ
- బూదిలి నూతన సచివాలయం భవనం ప్రారంభోత్సవం

సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శంకరనారాయణ

గోరంట్ల,డిసెంబర్ 8,ప్రభాతవార్త:

చంద్రబాబు మళ్లీ అధికారంలోకి తేవాలన్న ఉద్దేశ్యంతో రామోజి రావు తన పత్రికలో ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉన్నట్లుగా నిత్యం అసత్య కథనాలు రాస్తూ దృష్టి మళ్లించడా నికి నానా తంటాలు పడుతున్నారని, అయితే అనేక సంక్షేమ పథకాల్లో ఏదో ఒక పథకంతో లబ్దిపొందుతున్న ప్రజల నుంచి సీఎం జగన్ మోహన్‌రెడ్డికి ఆదరణ కనిపిస్తోందని పునుకొండ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ సృష్టీకరిం చారు. మండలంలోని పంచాయతీ కేంద్రం బూదిలిలో సచివాలయం,ఆర్బికె,హెల్త్ సెంటర్లను శుక్రవారం మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభోత్స వ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే శంకర నారాయణ మాట్లాడుతూ బాబును సీఎం కూర్చిలో కూర్చోబెట్టడానికి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదాలను వైఎస్ఆర్ ప్రభుత్వం పై అపాదిస్తూ అపద్దాలను పదే పదే రాస్తూ ఎలాగైన జగన్ ప్రభుత్వంపై బురద జల్లడానికి నిత్యం విషం చిమ్ముతున్నారని ఘాటుగా విమర్శించారు. సచివాలయ వ్యవస్థతో ప్రజలకు మండల కేంద్రాలకు రావాల్సిన అవపరం లేకుండా వారి గ్రామాల్లోనే అన్ని ధృవీకరణ పత్రాలు తీసుకుంటున్నారని,వాలంటీర్ల వ్యవస్థలతో ఇంటింటికి పథకాలు చేరుస్తూన్నామని గుర్తు చేశారు.అనంతరం ఎమ్మెల్సీ మంగమ్మ మాట్లాడుతూప్రభుత్వం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సంక్షేమ పథకాలను ప్రవేశ పుడుతోందని రాష్ట్రం అభివృద్ధి బాటలో నడవాలంటే జగనన్నతోనే సాధ్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ బ్యాక్ డైరెక్టర్ పాటూరి శంకర్‌రెడ్డి,జడ్పిటిసి జయరాం నాయక్,జిల్లా కోఅప్షన్ సభ్యులు డాక్టర్ భాషా,ఎంపీపీ ప్రమీళ మూర్తి,సింగల్‌విండో అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, రఘురామిరెడ్డి, సర్పంచ్‌లు రామాంజనేయులు, ఆశ్వర్థరెడ్డి, ప్రభాకర రావు,మండల,పట్టణ కన్వీనర్లు లక్ష్మినరసు,ధనుంజయరెడ్డి,మండల సచివాలయ కన్వీనర్ నరసింహారెడ్డి(సమర),ఎంపిటిసి మంజునాథ్,ఎంపిడిఓ రఘునాథ్‌గుప్తా,తహశీల్దార్ రంగనాయకులు,ఎపిఎం నారాయణతో పాటు వివిధ శాఖల అధికారులు,నాయకులు తదితరులు పాల్గన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ప్రభుత్వ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

- అంబేద్కర్‌భవన్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్

అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న కలెక్టర్ , సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు

హిందూపురం టౌన్, డిసెంబర్ 8 ప్రభాతవార్త

ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు తెలిపారు. శుక్రవా రం హిందూపురం పట్టణంలోని రహమత్‌పురం సర్కిల్‌లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌భవన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హిందూపురంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భవనాన్ని అందుబాటులోకి తేవడం చాలా ఆనందంగా వుందని కలెక్టర్ పేర్కొ న్నారు. ముఖ్యంగా అసంపూర్తి పనులతో నిలిచి పోయిన ఈ భవనాన్ని దా దాపు 2 కోట్ల వ్యయంతో సాంఘిక సంక్షేమ శాఖ నిధుల ద్వారా ప్రారం భించుకోవడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అంతేకా కుండా ఈ భవనానికి అవసరమైన అదనపు సౌకర్యాల కొరకు తనవంతుగా కృషి చేస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్మించుకున్న ఈ భవ నాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరి ముఖ్యంగా షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగలకు చెందిన ప్రజలు ఈ భవనా న్ని తక్కువ ఖర్చుతో వివాహాది శుభకార్యాలు చేసుకొనుటకు అనువుగా వుంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. భవన అభివృద్ధికిలో భాగంగా ఇతర కులాల వారికి కూడా చాలా తక్కువ ఖర్చుతో శుభ కార్యాలు మరియు ఇతర ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించు కోవడా నికి ఈ భవనం అనుకూలంగా వుంటు ందని కలెక్టర్ తెలిపారు. అనంతరం మున్సి పల్‌చైర్ పర్సన్ ఇంద్రజ మాట్లాడుతూ ప్రజలు చదువుకుంటే ఆ చదువు ద్వారా ఎన్నో ఉన్నత శిఖరాలు చేరు కోవచ్చని అంబేద్కర్ ఆశలను కొనసా గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సబ్‌కలెక్టర్ పెనుకొండ కార్తీక్, హిందూ పురం మున్సిపల్ కమీషనర్ ప్రమోద్‌కుమార్, జిల్లా సాంఘిక సంక్షే మశాఖ అధికారి శివరం గప్రసాద్, ఏపిఎంఐపి పిడి సుదర్శన్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి మోహన్‌రాం, వార్డు కౌన్సిలర్ నాగేంద్రమ్మ, అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ సభ్యులు జాంబవతి, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ప్రజా రంజక పాలన

- ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి

గ్రామ సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

కదిరి టౌన్, డిసెంబర్ 8 ప్రభాతవార్త

రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా రంజక పాలన అందిస్తున్నారని, ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రూరల్ మండల పరిధిలోని ముత్యాల చెరువు గ్రామ పంచాయితీలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం వెల్‌నెస్ సెంటర్ భవనాలను ర్పఆరంభించారరు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. వైకాపా ప్రభుత్వం అధికారంలో చేపట్టిన తర్వాత ప్రజల వద్దకే పాలన కొనసాగించడానికి గ్రామ/వార్డు సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేశారన్నారు. దీంతో అర్హులైన లబ్దిదారులకు సంక్షేమ పథకాలను అందజేస్తున్నారన్నారు. గతంలో ఏనాడూ లేని విధంగా ఒక వైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో మండల కార్యాలయాల చుట్టూ తిరిగినా ప్రయోజనం ఉండేది కాదని వాటన్నింటికి స్వస్థి పలికి నేరుగా లబ్దిదారులకు సంక్షేమ పథకాలు అందజేస్తున్నామన్నారు. పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని ముఖ్యమంత్రి అందిస్తున్నారని, వెయ్యి రూపాయలు దాటిన ప్రతి జబ్బుకు ఆరోగ్యశ్రీ వర్తింప చేస్తున్నారని, దివంగత నేత వైఎస్ఆర్ అడుగు జాడల్లో నడుస్తూ ప్రజా సంక్షేమానికి పాటుపడుతున్నామన్నారు. 40 సంవత్సరాలు ఇండస్ట్రీ అని చెప్పుకునే చంద్రబాబు అపద్ధపు రాజకీయాలు చేస్తూ జగన్‌పై బురదజల్లే కార్యక్రమాలు చేస్తున్నారని, వీటిని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. అనంతరం స్థల దాతలను ఎమ్మెల్యే సిద్దారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్‌సిపి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ఇద్దరు సిఐలు సస్పెన్షన్ - డిఐజి

అనంతపురం, డిసెంబరు 8, ప్రభాతవార్త ప్రతినిధి

హమీద్‌ఖాన్, నాగార్జునరెడ్డి

ఇద్దరు వ్యక్తులను వేర్వే రుగా సిఐలు ఇబ్బంది పెట్టినట్టు వచ్చిన వార్త లపై అనంతపురం జిల్లా ఎస్పీ కెకె ఎన్ అన్బురాజన్ స్పందించారు. తాడిపత్రి అ ర్బన్, బుక్కరాయసముద్రం సిఐలను డిఐజి అమ్మిరెడ్డి సస్పెండ్ చేశారు. ఎస్పీ అన్బురాజన్ ఇచ్చిన నివేదిక ఆధా రంగా అనంతపురం రేంజిడిఐజి అమ్మిరెడ్డి ఇద్దరు సిఐలను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తాడిపత్రి అర్బన్ సిఐ హమీద్‌ఖాన్, బుక్క రాయ సముద్రం సిఐ నాగార్జునరెడ్డి వేర్వేరుగా ఇద్దరు వ్యక్తుల పట్ల కఠినంగా ప్రవర్తించినట్లు సామాజిక మాధ్యమాలలో వైరల్ అయిన విషయం తెలిసిందే. దీనిపై ఎస్పీ వెంటనే స్పందించి ఆ ఇద్దరు సిఐలను వీఆర్‌కు తీసుకురా వడంతో పాటు సమగ్ర విచారణ జరిపించారు. జిల్లా ఎస్పీ ఇచ్చిన నివేదిక ఆధా రంగా డిఐజి ఆ ఇద్దరు సిఐ లను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

నీరిచ్చి విడపనకల్లు మండల రైతులను ఆదుకోండి

- వేలాది ఎకరాల్లో పంటలు పూత, పిందె దశలో ఉన్నాయి - హంద్రీనీవా నీటిని టిబిసికి మళ్లించి పంటలను కాపాడండి - మాజీ ఎమ్మెల్యే విశ్వ ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్‌ను కోరిన విడపనకల్లు మండల రైతులు

జాయింట్ కలెక్టర్‌తో మాట్లాడుతున్న దృశ్యం

విడపనకల్లు, డిసెంబర్ 8 ప్రభాతవార్త

మండలంలోన గుంతకల్లు బ్రాంచ్ కెనాల్ కింద వేలాది ఎకరాల్లో సాగైన పంటలకు నీర లేక ఎండుతున్నాయని వెంటనే ఆ పంటలకు నీరిచ్చి కాపాడాలని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో విడపనకల్లు మం డల రైతులు జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్‌కు విన్నవించారు. శుక్రవారం సా యంత్రం విడపనకల్లు మండల రైతులు, వైసిపి నేతలు, ప్రజాప్రతిని ధులతో కలిసి మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి జాయింట్ కల్టెర్‌ను కలిశారు. మండలలో ప్రస్తుతం సాగైన పంటల పరిస్థితులను వివరించారు. ఈ ఏడాది వర్షాభావం కారణంగా తుంగభద్ర నుండి నీటిని ముందుగానే నిలిపివేశా రన్నారు. ఐతే గుంతకల్లు బ్రాంచ్ కెనాల్ కింద రైతులు ఎప్పటిలాగే 30 వేల ఎకరాల్లో మిరప, శనగ, తదితర పంటలను సాగుచేశారన్నారు. హెచ్ఎల్‌సి కెనాల్‌కు నీటిని నిలిపివేసిన కారణంగా పూత, పిందె దశలో వున్న పంటలు ఎండి పోయే పరిస్థితి నెలకొందన్నారు. ఏతో రకంగా రైతులు కోట్లాది రూ పాయలు న ష్ట పో తా ం ని వెల్లడించారు. ఈ పరిస్థితుల్లో హంద్రీనీవా నుండి హెచ్ఎల్‌సికి నీటిని మళ్లించి టిబిసికి ఇవ్వాలని కోరారు. ఒక తడి ఇచ్చినా పంటలు చేతికి వచ్చే పరిస్థితి వుందని కావునా హంద్రీనీవా నీటిని మళ్లిం చాల ని జాయింట్ కలెక్టర్‌ను కోరారు. దీనిపై స్పందించిన జాయింట్ కలెక్టర్ తక్షణమే పరిస్థితిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా మని హామి ఇచ్చారు. ఈ కార్ యక్రమంలో బిసి విభాగం జిల్లా అ ధ్యక్షులు వీరన్న, ఎంపిపి పుష్పావతి, నాయకులు బసన్న, కరణం భీమిరెడ్డి, దోనేకల్లు రమేష్, కడప రబెంచి దేవరాజు, సోమిరెడ్డి, ఎంపిటిసి ఓబులే సు, ఉమా శంకర్, హంప య్య, శశిరెడ్డి, బండయ్యా, భీమలింగ, పెంచలపాడు కేశన్న, త్రిలోచనరెడ్డి, లతీఫ్, దేశాయ్ సిద్దార్థ్, ఎస్సి సెల్ సుంకన్న, గిరిబాబు, సత్తి, హవలిగి రాజశేఖర్, ఆంజనేయయ, పాల్తూరు రాజశేఖర్, వెంకటేష్, షణ్ముక్‌గౌడ్, నల్లసుంకన్న, గాజుల మల్లాపురం శంకర్‌గౌడ్, కొత్తకోట తిమ్మరాజు, హనుమంతు, తిమ్మాపురం ధనంజయరెడ్డి, శివారెడ్డి, నెట్టికల్లు, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నాయకుడి మృతికి నివాళులు అర్పించిన మాజీ మంత్రి కాలవ

బొమ్మనహాళ్, డిసెంబర్ 08 ప్రభాతవార్త:

నివాళులు అర్పిస్తున్న మాజీ మంత్రి కాలవ...

మండల పరిధిలోని సింగనహాళ్లి నరగామానికి చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు సురేష్(40) అనారోగ్యంతో శుక్రవారం ఉదయం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసలు గ్రామానికి చెరుకుని సురేష్ బౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన అంత్యక్రియలకు రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. సురేష్ తెలుగుదేశం పార్టీలో క్రీయాశీలకంగా పనిచేసేవాడని ఆయన లేని లోటు తీర్చలేనిదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బలరామిరెడ్డి, మాజీ ఎంపిటిసి తిప్పేస్వామి, గోపాల్, వన్నూరుస్వామి, తెదేపా నాయకులు తదితతరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి ఆలయానికి భూమి పూజ

కుందుర్పి, డిసెంబర్ 8 ప్రభాతవార్త

భూమి పూజ చేస్తున్న దృశ్యం

మండల కేంద్రంలో శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మించడానికి స్థల దాతలు బి.పాతన్న వారి కుటుంబ సభ్యులు మంజునాథ్ స్కూల్ దగ్గర స్థలాన్ని ఇవ్వడం జరిగింది. స్థల దాతలు అందరూ ఆయురారోగ్య అష్ట ఐశ్వర్య ఐశ్వర్యవంతులుగా ఉండాలని అయ్యప్పలు అందరూ కోరుతున్నారు. అయ్యప్ప స్వాములు అందరూ చన్నీటి స్నానం చేసి భక్త సిద్ధితో ఈరోజు దేవాలయం నిర్మించుటకు పిల్లర్ గుంతలు భూమి పూజ గుంతలు తవ్వి గుడి నిర్మించుటకు పని మొదలుపెట్టారు. కావున ఎవరైనా ముందు పడి అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మించుటకు విరాళాలు ఇవ్వడానికి ముందుకు రావాలని అయ్యప్ప స్వాములు కోరుతున్నారు.

ఘనంగా డిగ్రీ కళాశాల వార్షికోత్సవం

కుందుర్పి, డిసెంబర్ 8 ప్రభాతవార్త

మాట్లాడుతున్న ప్రిన్సిపాల్

మండల కేంద్రమైన కుందుర్పిలో వెలసిన స్థానిక రుషి సైన్స్ అండ్ హార్న్స్ కళాశాలలో శుక్రవారం 11వ వార్షికోత్సవ దినోత్సవం విద్యార్థులు అధ్యాపకుల మధ్య అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా డిగ్రీ మొదటి సంవత్సరం కళాశాల విద్యార్థులు పార్టీని తృతీయ డిగ్రీ సంవత్సరం విద్యార్థులకు ఫేర్‌వెల్ పార్టీని ఘనంగా జరుపుకున్నారు. అనంతరం ఏర్పాటైన సమావేశ సభకు స్థానిక ప్రిన్సిపాల్ అరుణ అద్యక్షతన సమావేశం కొనసాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి హెచ్ఎం తిప్పేస్వామి కుందుర్పి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణప్ప, ముఖ్య అతిథులుగా కుందుర్పి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణప్ప, ముఖ్య అతిథులుగా విచ్చేశారు. విద్యార్థులకు డిగ్రీ విద్యార్థి మీద ఉన్న అవకాశాల గురించి విద్యార్థులకు నిశితంగా వివరించి అవగాహన కల్పించి చైతన్య పరిచారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు విద్యార్థులను అధ్యాపకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

కణేకల్లులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి... ఏఐఎస్ఎఫ్ నాయకులు

కణేకల్లు, డిసెంబర్ 08 ప్రభాతవార్త:

మండలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల అందరితో కలిసి తహసీల్దార్ కార్యాలయం ముందు విద్యార్థి సంఘం నాయకులు, విద్యార్థులు నిరసన చేపట్టారు. తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ రజాక్‌వలికి అందించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆంజినేయులు, మండల అధ్యక్షులు శాంతరాజ్ మాట్లాడుతూ మండలంలో డిగ్రీ కళాశాల రావడం ప్రభుత్వానికి, పోలీసు అధికారులకు ఇష్టం లేదన్నారు. డిగ్రీ కళాశాల ఏర్పాటఉ చేసేంతవరకు ఉద్యమం ఉధృతం చేస్తామన్నారు. అదే విధంగా కణేకల్లు మండల వ్యాప్తంగా గ్రామ విద్యార్థిని విద్యార్థులు చదువుకోవాలంటే ఉరవకొండ, రాయదుర్గం, అనంతపురం జిల్లాకు వెళ్లి చదువుకోవాలని, ఉరవకొండకు వెళ్లినా 30కిలోమీటర్లు, రాయదుర్గంకు వెళ్లినా 30కిలోమీటర్లు, కళ్యాణదుర్గంకు వెళ్లినా 40కిలోమీటర్లు వెళ్లచదువుకోవాల్సి నటువంటి పరిస్థితి ఉందన్నారు. విద్యార్థిని విద్యార్థులు బస్సు పాసులు కట్టలేక గ్రామస్థాయిలో ఉన్నటువంటి విద్యార్థిని విద్యార్థులు జిల్లాకు నియోజకవర్గాలకు వెళ్లలేక అర్ధాంతరంగా మధ్యలోనే తల్లిదండ్రులు చదువులు మానిపిస్తున్నారన్నారు. విద్యార్థినిల విద్య మరింత బలోపేతం కావాలంటే ఖచ్చితంగా కణేకల్లు మండలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటఉ చేయాలని తెలిపారు. లేదంటే ఉద్యమ కార్యచరణ ప్రకటిస్తూ దశలవారిగా ఉద్యమాలు చేపట్టడానికి శ్రీకారం చుడతామని విద్యాశాఖ అధికారులకు అఖిలభారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్ఎఫ్)తరుపున హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు బాబాఫకృద్దీన్, యాకోబ్, రమేష్,ప్రదీప్, దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులుగా బంగి శివ రెండోసారి ఎన్నిక....

రాయదుర్గం, డిసెంబర్ 08 ప్రభావాతర్త:

జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన బంగి శివ ఫోటో

అనంతపురం ఉత్తర ప్రాంత ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులుగా పట్టణానికి చెందిన బంగి శివను రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నెల 6,7వ తేదీల్లో కళ్యాణదుర్గంలో జరిగిన ఎస్ఎఫ్ఐ 31వ జిల్లా మహాసభలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్నకుమార్, సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి రాంభూపాల్, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేష్‌ల సమక్షంలో జిల్లా అధ్యక్షులుగా బంగిశివను రెండోసారి ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా బంగి శివ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ 31వ జిల్లా మహాసభలో నాపై నమ్మకం ఉంచి రెండవసారి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడిగా నన్ను మరొక్కసారి ఎన్నుకున్నందుకు సహరించిన సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్‌కి, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకత్వానికి, రాయదుర్గం పట్టణ సిపిఎం, సిఐటియూ, ఎస్ఎఫ్ఐ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నాకు అప్పగించిన ఈ బాధ్యతను భారత విద్యార్థిసమైఖ్య(ఎస్ఎఫ్ఐ) నియమ నిబంధనలకు కట్టుబడి రాబోవు రోజుల్లో రాయదుర్గం ప్రాంతంలో ఎస్ఎఫ్ఐ సంఘాన్ని బలోపేతం చేయడానికి కృషి చేస్తానని, అదే విధంగా జిల్లాలో విద్యార్థి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వ పాఠశాలలు, సాంఘిక సంక్షేమ హాస్టల్లో మౌలిక సదుపాయాల కల్పన, ప్రభుత్వ విద్య పరిరక్షణకై, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు ఫీజుల రూపంలో చేస్తున్నటువంటి దోపిడిలపై రాజీలేని పోరాటాలను నిర్వహిస్తూ విద్యార్థి విద్యార్థులకు అండగా ఉంటానని తెలిపారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

హిందూపురం టౌన్, డిసెంబర్ 8 ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న దీపిక

రాష్ట్రంలోని పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని హిందూపురం వైసిపి నియోజకవర్గం సమన్వయకర్త దీపిక అన్నారు. శుక్రవారం వైసీడ్స్ ఏపి జగన్ కార్యక్రమంలో భాగంగా హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని 14వవార్డు హౌసింగ్ బోర్డు కాలనీలో జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా దీపిక మాట్లాడుతూ ఈ వార్డులో టిబిటి నాన్ టిబిటి కింద 21,65,56,014 రూపాయల లబ్ధి చేకూరిందన్నారు. వైసిపి ప్రభుత్వం ఏర్పడిన నాలుగన్నర సంవత్సరాల్లో రాష్ట్రంలో సంక్షేమ విప్లవం జరిగిందని నాడు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసంకల్ప యాత్రలో ఇచ్చిన మాట ప్రకారం నవరత్నాలను అమలు చేసి అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ప్రమోద్ కుమార్, మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజ, మున్సిపల్‌వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి, వైసిపి పట్టణ ఏ బ్లాక్ కన్వీనర్ సిఎం సాదిక్, కౌన్సిలర్లు నాగేంద్రబాబు, జయప్ప, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హిందూ సంఘాల శోభాయాత్ర

హిందూపురం టౌన్, డిసెంబర్ 8 ప్రభాతవార్త

శోభాయాత్రలో పాల్గొన్న హిందూ సంఘాలు

శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్రట్రస్ట్, విశ్వహిందూపరిషత్ ఆధ్వర్యంలో శుక్రవారం జనసంపర్క అభియాన్‌లో భాగంగా హిందూపురం పట్టణంలో శోభాయాత్ర నిర్వహించారు. అయోధ్య శ్రీరాములవారి పవిత్రాక్షతలు శోభాయాత్ర హిందూపురం పురవీధుల్లో ఘనంగా సాగింది. పట్టణంలోని మైలాపురం కూడలి వద్ద మొదలైన యాత్ర వాల్మీకి కూడలి వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూపరిషత్ జిల్లా కార్యదర్శి హరిప్రసాద్, చారుకీర్తి, బిజెపి నాయకులు ఆదర్శ్‌కుమార్, పార్థసారధి, రమేష్‌రెడ్డి, హిందూ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

లేపాక్షి, డిసెంబర్ 8 ప్రభాతవార్త

మృతి చెందిన గుర్తుతెలియని వ్యక్తి

మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ గోపి

మండలంలోని గోపిదేవరపల్లి గ్రామ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు ఎస్ఐ గోపి తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. శుక్రవారం దేవరపల్లి గ్రామానికి చెందిన వ్యక్తులు గ్రామ పొలిమేరలో ఓ గుర్తుతెలియని మృతదేహం వున్నట్లు కొందరు పోలీస్‌స్టేషన్‌లో సమాచారం అందించారు. వెంటనే సిబ్బందితో వెళ్లి పరిశీలించారు. మృతునికి 40 నుండి 50 సంవత్సరాల మధ్య వయసు వుంటుందన్నారు. ఒంటిపై బ్రౌన్ కలర్ నిక్కర్ వేసుకున్నాడన్నారు. ఈ వ్యక్తి వివరాలు తెలిస్తే లేపాక్షి పోలీసుస్టేషన్‌కు సమాచారం అందించాలన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ప్రతి పేదవాడికి ఉచిత వైద్యం అందించడమే లక్ష్యం....కాపు భారతి..

రాయదుర్గం, డిసెంబర్ 08 ప్రభాతవార్త:

వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్లు....

ప్రతి పేదవాడికి ఉచిత వైద్యసేవలు అందించడమే లక్ష్యమని జిల్లా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి ఛైర్‌పర్సన్ కాపు భారతి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో సన్‌రే హాస్పిటల్ వైద్యుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని స్థానిక నాయకులు,ప్రజా ప్రతినిధులతో కలిసి ఆమె ప్రారంబించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాపు భారతి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం ప్రజలకు అవసరమైన వైద్య సేవలు ఉచితంగా అందించడం కోసం ముందుకొచ్చిన సన్‌రే హాస్పిటల్ వైద్య సిబ్బందిని అభినందించారు. అనంతరం డాక్టర్ స్రవంతి నివేదిత రెడ్డి మాట్లాడుతూ ప్రతి పేదవాడికి కార్పొరేట్ వైద్యం అందించాలనే లక్ష్యంతో ఉచిత మెడికల్ క్యాంపులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేక డాక్టర్‌ల బృందంతో అవసరమైన వైద్య పరీక్షలు చేసి ఉచితంగా ముందులు కూడా ఇస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ప్రతి పేదవాడిని ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా సాధ్యమైనంతవరకు అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు. వారంతో ప్రతి బుధవారం, శుక్రవారం రెండు రోజులు స్పెషలిస్ట్ డాక్టర్లతో ఉచితంగా మెడికల్ క్యాంపులను నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మెన్లు శ్రీనివాస్‌యాదవ్, కౌన్సిలర్లు గోవిందరాజులు, ఫకృద్దీన్, మంజునాథ, శ్రీనివాస్‌రెడ్డి, వైసిపి నాయకులు ముస్తాక్, శివప్ప తదితర నాయకులు, కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నేడు శ్రీ విప్రమలై లక్ష్మి నవ నరసింహస్వామి కార్తీక దీపోత్సవం...

రాయదుర్గం రూరల్, డిసెంబర్ 08 ప్రభాతవార్త:

మండల పరిధిలోని మల్లాపురం గ్రామ సమీపాన ఉన్న శ్రీ విప్రమలై నవనరసింహస్వామి ఆలయంలలో నేడు శనివారం కార్తీక దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి సభ్యులు పేర్కొన్నారు. కార్తీక మాసం చివరి శనివారం సందర్భంగా స్వామిరికి ఉదయం నుండి ప్రత్యేక పూజలునిర్వహించి సాయంకాలం కార్తీకదీపోత్సవాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ దీపోత్సవ కార్యక్రమంలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని వారు విజ్ఞప్తి చేశారు.

ఆడుదాం ఆంధ్ర కిట్ల పంపిణీ

బెలుగుప్ప, డిసెంబర్ 8 ప్రభాతవార్త

ఆడుదాం ఆంధ్ర కిట్లను పంపిణీ చేస్తున్న మండల విద్యాధికారి

మండల కేంద్రంలోని విద్యాధికారి కార్యాలయంలో మండలంలో ఉన్న అన్ని పంచాయితీలకు ఆడుదాం ఆంధ్ర కిట్లను మండల విద్యాధికారి మల్లారెడ్డి, మండల పరిషత్ అధికారి రామచంద్ర ఆధ్వర్యంలో కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ.. డిసెంబర్ 15 నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకమైన ఆడుదాం ఆంధ్ర క్రీడల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభిస్తారన్నారు. అదే రోజు ఈ క్రీడా పోటీలు రెండు నెలలపాటు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శిలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భవిష్యత్తు ఉండాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలి

- టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ శాసనసభ్యులు ఉన్నం హనుమంతరాయ చౌదరి

శెట్టూరు, డిసెంబర్ 8 ప్రభాతవార్త

మండల పరిధిలోని మాకొడికి గ్రామంలో బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని స్థానిక నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు ఉన్నం హనుమంతరాయ చౌదరి, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కరణం రామ్మోహన్‌చౌదరి పాల్గొన్నారు. ఈ చేతకాని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి న ఉంచి దోచుకోవడం, దాచుకోవడమే పనిగా పెట్టుకున్నారని ఇంక గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి ఎక్కడ గుర్తుంటుందని, గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ఒక్క చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే జరుగుతాయని ఉ న్నం హనుమంతరాయ చౌదరి పేర్కొన్నారు. వైకాపా ఎమ్మెల్యేలు, మంత్రులు గత ప్రభుత్వంలో పూర్తి చేసిన వాటికి రంగులు వేసుకుని ప్రారంభించడం, చేసిన వాటికే తిరిగి శంకుస్థాపనలు చేయడం తప్ప వాల్లు సాధించిన ప్రగతి ఏమీ లేదని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ శ్రీశైలం దేవస్థానం ట్రస్టు బోర్డు మెంబర్ ఆర్జి శివశంకర్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు గురుప్రసాద్, సర్పంచు చెన్నకేశవ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని శ్రీనివాసులురెడ్డి, మాజీ సర్పంచు కొత్తపల్లి గోవిందరెడ్డి, మాజీ మండల ప్రధాన కార్యదర్శి రంగప్ప, మాజీ సింగిల్ విండో ఉపాధ్యక్షులు మారుతి కుమార్, గడ్డం రామాంజినేయులు, పాలబండ్ల రామన్న, చెన్నారెడ్డి, జయరాములు, గంగిరెడ్డి షామీర్, మునీర్‌ఖాన్, భార్గవ్, పూజారి గోపి, మాబు, గోపాల్, బండి గోపాల్, షేక్యానాయక్, యల్లప్ప, శీనప్ప, పాతన్న, రాధాకృష్ణ, సోమశేఖర్, వీరేష్, సన్న ఈరపన్న, బొమ్మయ్య, దుర్గప్ప, నరసింహులు, కనుకూరు నాగభూషణ, కురుబ శీన, తలారి చంద్రమౌళి, చాకలి రామాంజినేయులు, శ్రీనివాసులు, వి.వీరాంజినేయులు, సత్యనారాయణ, మారుతి, టి.ప్రభాకర్, చెవిమేష్, దినేష్, ఈరన్న, మంజు, వెంకటేష్, మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అన్నచేతిలో హతమైన తమ్ముడు

శెట్టూరు, డిసెంబర్ 8 ప్రభాతవార్త

హతుడైన వ్యక్తి

మృతి చెందిన వ్యక్తి (ఫైల్‌ఫోటో)

ఒక సెల్‌ఫోన్ వివాదంలో అన్న చేతిలో తమ్ముడు హతమైన సంఘటన శెట్టూరు మండల పరిధిలోని కనుకూరు గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్ఐ, గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు.. అన్నదమ్ములు ఎంతోఅన్యోన్యంగా జీవనం కొనసాగిస్తూ ఉండేవారు.. అయితే మొబైల్‌ఫోన్ తనకు తెలియకుండా కొనుగోలు చేసినందుకు గాను తలెత్తిన వివాదం రానురాను హత్యకు దారి తీసినంత పనైంది. ఈ గొడవల్లో తమ్ముడు కృష్ణమూర్తిని అతి దారుణంగా గొడ్డలితో నరికి చంపాడు అన్నరవి. దీంతో ఒక్కసారిగా కనుకూరు గ్రామ ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. గ్రామ ప్రజలు పోలీసులకి సమాచారం ఇవ్వడంతో శెట్టూరు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని రవిని అదుపులోకి తీసుకుని విచారణ చేయగా తానే తన తమ్ముడిని హత్య చేసినటు అంగీకరించి పోలీసులకి లొంగిపోయాడు రవి. మొబైల్‌ఫోన్ కోసం తమ్ముడిని హత్య చేశానని క్షణికావేశంలో ఈ పని చేసినట్లు రవి కన్నీటి పర్యంతమయ్యాడు. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నారు.

వేగవంతంగా ఇల్లు నిర్మించుకోవాలి

- గృహ నిర్మాణశాఖ అధికారి

బెలుగుప్ప, డిసెంబర్ 8 ప్రభాతవార్త

విలేకరులతో మాట్లాడుతున్న గృహ నిర్మాశాఖ అధికారి

మండల కేంద్రంలో హౌసింగ్ అధికారి వెంకట శివారెడ్డి మాట్లాడుతూ.. వేగవంతంగా ఫిబ్రవరి 16వతేదివరకు ఇల్లును పూర్తిచేయాలని తెలిపారు. ఈ మండలంలో 926 పూర్తి అయ్యాయని, 456 రూప్ లెవెల్‌లో ఉన్నాయని, 339 బేస్ మెంట్‌లో ఉన్నాయని, 97 కీరమట్టం, 20 మూతవేసిన ఇళ్లు ఉన్నాయని తెలిపారు. మెగా క్యాంపస్ డ్రైవ్ ద్వారా ఇళ్లును పూర్తి చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ వారికి రూ.50వేలు ఆర్థిక సాయం చేస్తారని, పొదుపుసంఘాల నుంచి 35వేలుఇల్లు నిర్మించడానికి ఆర్థిక సాయం చేస్తుందని తెలిపారు. గ్రామాల్లో ఉండే ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లు త్వరగా పూర్తి చేయాలని ఇల్లు నిర్మించిన వారికి తెలపాలని కోరారు.

రాష్ట్రపతి అవార్డు పొందడం నా అదృష్టం

- సాయికౌస్తువ్ దాస్‌గుప్తా

పుట్టపర్తిటౌన్, డిసెంబర్ 08, ప్రభాతవార్త

విలేకరులతో మాట్లాడుతున్న సాయికౌస్తువ్ దాస్ గుప్తా

అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా న్యూఢిల్లీలో విజ్ఞాన్ భవన్‌లో ఈ నెల 4వ తేదిన జరిగిన ప్రతిష్టాత్మక వేడుకల్లో దివ్యాంగజన్ 2023 సాధికారత కోసం జాతీయ అవార్డు పుట్టపర్తికి చెందని సాయికౌస్తువ్ దాస్ గుప్తాకు రాష్ట్ర పతి ద్రౌపది ముర్ము అందజేశారు. ఈ సందర్భంగా పుట్టపర్తికి విచ్చేసిన ఆయన తన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ, భారత దేశపు వీల్ ఛైర్‌వారియర్ యాక్సెసిబిలిటీ, ఇన్‌క్లూజన్ రంగంలో తన అసాధరణమైన సహకారానికి గుర్తింపు పొందిన తాను గ్లోబల్ టేడ్ ఎక్స్‌మోటివేషనల్ స్పీకర్, 90% లోకో మోటర్‌వైకల్యం ఉన్న నాకు శ్రీసత్యసాయి బాబా ఆశీస్సులతో దివ్యాంగజన్ విభాగంలో వ్యక్తిగత నైపుణ్యానికి జాతీయ అవార్డును అందుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. గిన్నిస్, లిమ్కా వరల్డ్ రికార్డు కలిగి ఉన్న దాస్ గుప్తా ఇప్పటి వరకు వివిధ వేదికలపై 500పైగా అవార్డులను అందుకున్నానని తెలిపారు. అదే విధంగా పుట్టపర్తి నుండి ఢిల్లీకి వెళ్ళడానికి విమానంలో తనకు అనుగుణమైన సౌకర్యాలు లేనందు వల్ల తన సొంత వాహనంలోనే ఢిల్లీ వెళ్ళి రావడానికి చిన్నచిన్న ఇబ్బందులు సైతం ధైర్యంగా ఎదుర్కొని దాదాపు 8 రోజులు ప్రయాణం చేశానన్నారు. చివరగా సామాన్య ప్రజలకు తన సందేశాన్ని వివరిస్తూ అంగవైకల్యం ఉన్న తన లాంటి వాళ్ళు సమాజంలో బ్రతికి జీవిస్తున్నప్పుడు, సామాన్య ప్రజలు జీవితంలో ఎన్నో ఇబ్బందులు ఎదురువచ్చినా వాటిని ధైర్యంగా ఎదుర్కొని సంతోషంగా నవ్వుతూ జీవించాలని కోరారు.

కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

ప్రచారం చేస్తున్న దృశ్యం

అమరాపురం, డిసెంబర్ 8,ప్రభాతవార్త: మండల కేంద్రంలో శ్రీ సాయి విద్యానికేతన్ పాఠశాల ఆవరణం నందు ఈ నెల 10 తేదిన నిర్వహించే నాడ ప్రభు కెంపేగౌడ,బసవయ్య జయంతి వేడుకలను విజయవంతం చేయాలని కుంచిటిగ ఒక్కలిగ స్త్రీ శక్తి నాయకురాలు మాజీ ఎంపీపీ మీనాక్షి రామిరెడ్డి,లక్ష్మిదేవి,దీప,బిఎల్ఆర్ శిల్ప,సాయి సరీస్,మంజుల, హేమలత, గీత,రత్నమ్మ తదితరులు పేర్కొన్నారు.ఒక్కలిగ సేవాసమితి నాయకులు విశ్వేశ్వర,నాగోనిపల్లి మంజునాథ్,రంజిత్,రఘు తదితరుల సమక్షంలో ప్రాచారం నిర్వహించారు.కావున ఒక్కలిగ సోదర,సోదరీమణులు భారీ సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

కమనీయంగా శ్రీనివాసకళ్యాణం

-వైభవంగా విగ్రహాల ప్రతిష్ఠాపన

హిందూపురం, డిసెంబర్ 8 ప్రభాతవార్త

జయ విజయుల విగ్రహాల ప్రతిష్ఠ దృశ్యం

శ్రీవినాయకస్వామి

కళ్యాణంకు హాజరైన భక్తులు

పట్టణంలోని శ్రీబాలాజీనగర్‌లో వెలసిన శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో దేవతామూర్తుల విగ్రహప్రతిష్ఠాపన సందర్భంగా శ్రీనివాసకళ్యాణం నిర్వ హించారు. ఆల య ప్రాంగణంలో శ్రీవినాయక, శ్రీఆంజనేయ స్వామి, గరుత్మం తుడు, విశ్వక్సేనుడు, జయవిజయుల విగ్రహాలను నూతనంగా ఏర్పాటు చేయగా శుక్రవారం తెల్లవారుజామున ప్రాణ ప్రతిష్ఠ చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా హోమాలు చేశారు. అనంతరం మేదమంత్రాల ఉచ్చరణల మధ్య శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాసకళ్యాణం కన్నులపండుగా నిర్వహించారు. తదుపరి భక్తులకు అన్న సంతర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు సుబ్రమణ్యం, ప్రసాద్, నామా రవి, ఈడిగ రామకృష్ణప్ప, ఆంజనేయులు, మాజీ మున్సిపల్‌కౌన్సిలర్ హరినాథ్, పెద్దసంఖ్యలో మహిళలు తరలివచ్చి పూజల్లో పాల్గొన్నారు.

ఇద్దరు నిందితుల అరెస్ట్

హిందూపురం, డిసెంబర్ 8 ప్రభాతవార్త

వైసిపి నాయకురాలు మధుమతిరెడ్డి, ఆమె వర్గీయులను సోషల్ మీడియాలో వీడియో ద్వారా బెదిరించిన కేసులో అరెస్ట్ అయిన నిందితుడు మంజునాథ్ అలియాస్ వరు ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా మరో ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు హిందూపురం అప్‌గ్రేడ్ సిఐ శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో చౌళూరుకు చెందిన మురళి, పట్టణానికి చెందిన గోపికృష్ణ వున్నారని వీరిని కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి రిమాండ్‌కు ఆదేశించారని తెలిపారు.

మోటర్లకు మీటర్లు బిగించేందుకు బ్యాంకుపాసు బుక్కులు సేకరించడం తగదు

- హిందూపురం పార్లమెంటు అధికార ప్రతినిధి శశాంక్‌బాబు

విల

ప్రసాద్‌రెడ్డి జయంతి సందర్భంగా అన్నదానం

అనాథ చిన్నారులతో కేక్ కట్ చేయిస్తున్న ప్రసాద్‌రెడ్డి కుటుంబీకులు

అనంతపురం సిటి, డిసెంబర్ 8 ప్రభాతవార్త

స్వర్గీయ భూమిరెడ్డి శివప్రసాద్‌రెడ్డి 59వ జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రసన్నాయపల్లి స్వర్గీయ భూమిరెడ్డి శివ ప్రసాద్‌రెడ్డి జయంతిలను పురస్కరించుకుని వారి కుటుంబీకులు నగరంలోని మీనాక్షమ్మ సమ్మిలిత విధాత కేంద్రంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత అనాథ చిన్నారుల చేతులు మీదుగా స్వర్గీయ బూమిరెడ్డి శివ ప్రసాద్‌రెడ్డి జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్‌ను వారి కుటుంబీకులు అనాథ చిన్నారుల చేతులుమీదుగా కటింగ్ చేయించారు. అనంతరం మీనాక్షమ్మ సమ్మిలిత వికాస కేంద్రంలో ఉన్న చిన్నారులతోపాటు విద్యార్థినీలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దివంగత నేత భూమిరెడ్డి శివ ప్రసాద్‌రెడ్డి నిరంతరం పేదల అభ్యున్నతి కోసం పరితపించారన్నారు. పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా తన జీవితాన్ని కొనసాగించారని, ఆయన భౌతికంగా లేనప్పటికీ ఆయన ఆశయ సాధన కోసం అన్నదాన కార్యక్రమంతోపాటు సేవా కార్యక్రమాలను చేపట్టడం జరుగుతోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో భూమిరెడ్డి శివ ప్రసాద్‌రెడ్డి సతీమణి, మాజీ సర్పంచు భూమి రెడ్డి సావిత్రమ్మ, వారి కుమారుడు వెంకట రమణారెడ్డి, వైసీపీ నేత నాగార్జునరెడ్డి, మీనాక్షమ్మ సమ్మిలిత వికాస కేంద్రం వ్యవస్థాపకులు కాటరింగ్ రమణ తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారుల హక్కులు-చట్టాలపై అవగాహన
- విద్యార్థి దశ నుంచి అలవర్చు కోవాలి
- బ్లూమూన్ విద్యా సంస్థల చైర్మన్ మంచి శివశంకర్ అధ్యక్షతన సమావేశ:

పోస్టర్‌ను ఆవిష్కరిసుత్నన ఆర్డిఓ వంశీ కృష్ణ

కదిరి, డిసెంబర్ 8 ప్రభాతవార్త

విద్యార్థి దశ నుంచి వినియోగదారుల హక్కులు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని కదిరి ఆర్డిఓ సన్ని వంశృకృష్ణ తెలియజేశెర. శుక్రవారం కదిరి రూరల్ పరిధిలోని బ్లూమూన్ కళాశాలలో సత్యసాయి కంజ్యూమర్ అవేర్‌నెస్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యా సంస్థల అధినేత శివశంకర్ అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈస ందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్డిఓ మాట్లాడుతూ.. వస్తువుల నాణ్యత, ఇతర వివరాలు తెలుసుకునే హక్కు ప్రతి పౌరునికి ఉంటుందన్నారు. విద్యార్థులు, గ్రామాలలో చట్టాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో వినియోగదారులు మోసపోకుండా చైతన్య పరచాల్సిన అవసరం ఉందని తెలియజేశ్శారు. విద్యార్థులు ఆన్లఐన్ కొనుగోలు వస్తువులపై అప్రమత్తంగా ఉండి మోసం జరిగినట్లు అయితే ఆన్‌లైన్ ద్వారా ఫజర్యాదు చేయవచ్చు అన్నారు. అనంతరం వినియోగదారుల హక్కులు-చట్టాల బాధ్యతల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల సంఘాల సమాఖ్య సురేష్‌కుమార్, జిల్లా ఫుడ్ ఇన్స్‌పెక్టర్ రామచంద్ర, బ్లూమూన్ విద్యా సంస్థల సిబ్బంది పాల్గొన్నారు.

కలెక్టర్ అరుణ్‌బాబుపై విమర్శలు చేస్తే తగిన గుణపాఠం చెబుతాం
- మాల మహాసభ రాయలసీమ ఇన్‌చార్జ్ గుమ్మగట్టు ఈశ్వరయ్య

ఈశ్వరయ్య

ఓబుళదేవరచెరువు, డిసెంబర్ 8, ప్రభాతవార్త : శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబుపై విమర్శలు చేస్తే తగిన గుణపాఠం చెబుతామని మాల మహాసభ రాయలసీమ ఇన్‌చార్జ్, జై భీమ్ భారత్ పార్టీ పుట్టపర్తి ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మగట్టు ఈశ్వరయ్య హెచ్చరించారు. కలెక్టర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ ఈశ్వరయ్య శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతు భరోసా నిధుల విడుదలకు పుట్టపర్తి విచ్చేసిన సందర్భంలో పాసుల విషయంపై కలెక్టర్‌ను దూషించడం తగదన్నారు. అధికార మదంతో కొందరు వైసిపి నాయకులు నిజాయితీ గల జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబుపై విమర్శలు చేస్తే మాల మహాసభ వేదికగా బుద్ధిచెబుతాం అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్‌ను అమానుషంగా దూషించిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఎస్పీకి ఫిర్యాదు చేశామన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల ఆకస్మిక తనిఖీ

రిజిష్టర్లను తనిఖీ చేస్తున్న సూపర్‌వైజర్

ఓబుళదేవరచెరువు, డిసెంబర్ 8, ప్రభాతవార్త : మండల పరిధిలోని కొండకమర్ల గ్రామం లోని అంగన్‌వాడీ కేంద్రాలను శుక్రవారం సూపర్‌వైజర్ విజయ కుమారి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాల్లోని స్టాక్ రిజిష్టర్, ప్రీ స్కూల్ నిర్వాహణ, హాజరు పట్టికలను తనిఖీ చేశారు. అనీమి యా, రక్తహీనతలకు గురికాకుండా బాలింతలు, గర్భిణులకు సూచిం చారు. అంగన్‌వాడీ కేంద్రాల్లోని సేవలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు భారతి, రత్నమ్మ సహాయకురాలు సులోచన తదితరులు పాల్గొన్నారు.

దీక్షలో ఉన్న అయ్యప్పస్వాములకు అన్నదానం

మాలదారులకు భోజనం వడ్డిస్తున్న అన్నదాత

ఓబుళదేవరచెరువు, డిసెంబర్ 8, ప్రభాతవార్త : మండల పరిధిలోని యం కొత్తపల్లి బండపై వెలసిన శ్రీధర్మశాస్త అయ్యప్పస్వామి ఆలయంలో శుక్రవారం మండల కేంద్రానికి చెందిన బాలాజీ హార్డ్ వేర్ దుకాణం యజమాని తారరాం కుంటుబ సభ్యులు దీక్షలో ఉన్న అయ్యప్ప స్వాములకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు ఆధ్వర్యంలో అయ్యప్పస్వామికి పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం 485 మంది అయ్యప్ప భక్తులకు అన్నదాన వితరణ చేపట్టారు. ప్రతి యేటా శాశ్వత అన్నదాతలుగా మాలదారులకు అన్నదానం ఏర్పాటుకు అవకాశం కల్పించిన ఆలయ నిర్మాణ సంకల్పకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మృతి చెందిన ఆనంద్

నుజ్జు నుజ్జు అయిన కారు

నల్లచెరువు, డిసెంబర్ 8, ప్రభాతవార్త:

మండల పరిధిలోని దేవరింటిపల్లి క్రాస్ సమీపంలోని 42వ జాతీయ రహదారిపై కారు, లారీ ఢీకొని వ్యక్తి మృతి చెందడం జరిగింది. కుటుంబ సభ్యులు చిన్నాన్న అరుమురగన్ స్థానిక ఎస్సై లింగన్నకు తెలిపిన వివరాల మేరకు మృతుడు ఆనంద్ (26) డ్రైవింగ్ చేస్తూ కదిరి నుండి బేకరీకి కావల్సిన సరుకులు ఆర్డర్ తీసుకొని తనకల్లుకు తిరిగి వస్తున్న సమయంలో కారు అదుపుతప్పి ఆనంద్ అక్కడిక్కడే మృతి చెందడం జరిగింది. స్థానికి ఎస్సైలింగన్న కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది.

రాజ్యాధికారం దిశగా అడుగులేద్దాం- బీసీ ఐక్యవేదిక
- బడుగులకు ప్రాధాన్యమిచ్చే పార్టీలకే తమ మద్దతు

సమావేశంలో పాల్గొన్న బీసీ ఐక్యవేదిక నాయకులు

నల్లమాడ డిసెంబర్ 08 ప్రభాతవార్త,

రాబోవు అసెంబ్లీ, పార్లమెంట్ సార్వత్రిక ఎన్నికల్లో బీసీలకు యాభైశాతం సీట్లుకేటాయించే పార్టీలకు తమ సంపూర్ణమద్దతు ఉంటుందని బడుగుల రాజకీయ ఐక్యవేదిక ప్రకటించింది. శుక్రవారం నల్లమాడలో ఏర్పాటుచేసిన బీసీ ఐక్యవేదిక రాజకీయ చైతన్య సదస్సు సత్యసాయి జిల్లా బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు శ్రీరాములు, గౌరవాధ్యక్షులు సామకోటి ఆదినారాయణలను పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో బీసీ జనాభా సగానికి పైగా ఉందని దానికి అనుగుణంగా చట్టసభల్లో బీసీలకు సరైన ప్రాతినిధ్యం లేకపోవడం సమన్యాయ లోపానికి నిదర్శనమన్నారు. బడుగువర్గాలకు జనాభా ప్రాతిపదికన రావాల్సిన ఆర్థిక, రాజకీయ, సామాజిక ప్రయోజనాలను ఉన్నతస్థాయి వర్గాలు అనుభవిస్తున్నాయని ఆరోపించారు. పార్టీల ఆధిపత్యం ఉన్న పార్లమెంటరీ వ్యవస్థలో బడుగువర్గాలను రాజకీయ పార్టీలు కేవలం ఓటు బ్యాంకుగానే వాడుకుంటున్నారని విమర్శించారు. దీనికి ప్రధానకారణం బడుగువర్గాల్లో ఐక్యతాలోపమని గుర్తుచేసుకున్నారు. ఎన్నికల్లో బడుగువర్గాల కోసం రాజకీయపార్టీలు బూటకపు ఎజెండాలు రూపొందించి వాటి అమలులో ద్వంద్వనీతి ప్రదర్శిస్తున్నాయని ఆరోపించారు. దేశంలో 90శాతంపైగా రాజకీయపార్టీలు ఉన్నతస్థాయి వర్గాల చేతుల్లో ఉన్నాయని, బడుగువర్గాలు తమప్రయోజనాల కోసం పటిష్టమైన రాజకీయ వ్యవస్థను రూపొందించుకొని రాజ్యాధికారం దిశగా అడుగులువేయాలని పిలుపునిచ్చారు. రాబోవు ఎన్నికల్లో బీసీలకు అధికప్రధాన్యమిచ్చే పార్టీలకు కుల, మత, వర్ణ, ప్రాంతీయ భేదాలు లేకుండ మద్దతిస్థామని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో బుట్టినాగ భూషణంనాయుడు, ఈశ్వరయ్య, చలపతి, వేణుగోపాల్, చంద్రాయుడు, చంద్ర, రమణ,శ్రీనివాసులు, చెన్నకేశవుపు,రమణ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అధికార పార్టీ నాయకులపై చర్యలు తీసుకోవాలి - కోలా వెంకటరమణ

వెంకటరమణ

కదిరి టౌన్, డిసెంబర్ 8 ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన హిందూపురం అధికార పార్టీ నాయకులపై చర్యలు తీసుకోవాలని డిక్కి రాయలసీమ జోనల్ ప్రెసిడెంట్ కోలా వెంకటరమణ డిమాండ్ చేశారు. శుక్రవారం ఈ మేరకు పత్రికా ప్రకటన విడుదల చేశారు. సత్యసాయి జిల్లా కలెక్టర్‌పై లేనిపోని నిందారోపణలు చేయడం సమంజసం కాదన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టపర్తి పర్యటన సందర్భంగా అధికార పార్టీ నాయకులకు విఐపి పాసులు ఇ వ్వలేదన్న ఉద్దేశ్యంతో కలెక్టర్‌పై నింధలు వేయడం సబబు కాదన్నారు. విఐపి పాసుల విషయంలో ప్రొటోకాల్‌ను అనుసరించి పాసులు మంజూరు చేస్తారని, ఈ విషయం గుర్తుంచుకోవాలని హితవు పలికారు. బాధ్యతలుగల ఐఎఎస్ అధికారిని దూషించిన నేతలపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులను ఆయన కోరారు.

పాఠశాలకు కుర్చీల వితరణ

కుర్చీలు వితరణ చేస్తున్న ఎన్ఆర్ఐ నాగిరెడ్డి

నంబులపూలకుంట, డిసెంబర్ 8, ప్రభాతవార్త:

నంబులపూలకుంటకు చెందిన ఎన్ఆర్ఐ అచ్చిరెడ్డి నాగిరెడ్డి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలకు 30 కుర్చీలను వితరణ చేయడం జరిగింది. పాఠశాలలో ఉపాధ్యాయులకు కుర్చీల కొరత ఉందని నాగిరెడ్డి దృష్టికి తీసుకెళ్ళగా ఆయన 30 కుర్చీలను అందజేశారు. గతంలో కూడా ఈ ఉన్నత పాఠశాలకు లైబ్రరీ, తరగతి గది, విద్యార్థులకు త్రాగునీరు, బోరు మరియు ఆర్ఓ మరమ్మత్తులు వంటి కార్యక్రమాలకు తన సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శిరీష, ఎస్టియు జిల్లా గౌరవాధ్యక్షులు రామాంజులుయాదవ్, ఎస్టియు జిల్లా కౌన్సిల్ మెంబర్ రమణనాయక్, ఎస్డిఎస్ఎస్ ఏఏ సెక్రటరీ సందీప్‌కుమార్, పాఠశాలలోని ఇతర ఉపాధ్యాయులు మురలీ, రహీం, వరలక్ష్మీ, సుదర్శన్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

కత్తితో దాడి చేసిన నిందితుడు అరెస్ట్
- డిఎస్‌పి సిఎం గంగయ్య

సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్‌పి

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 8 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలో కొన్ని రోజుల క్రితం రమాదేవి అనే మహిళ మెడలో బంగారు గొలుసు లాక్కునే ప్రయత్నంలో ఆమెపై కత్తితో దాడి చేసిన నిందితుడు అల్లు సతీష్ నాయుడును శుక్రవారం పట్టణంలోని సాయితేజ థియేటర్ వద్ద అరెస్ట్ చేసినట్లు డిఎస్‌పి సిఎం గంగయ్య తెలిపారు. పట్టణ పోలీసుస్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్‌పి మాట్లాడుతూ గత నెల 29పతేదీన కాల్వగడ్డలో నివాసం వుంటున్న అంకిరెడ్డి రమాదేవి, అంకిరెడ్డి వెంకటరామిరెడ్డిలపై కత్తితో దాడి జరిగిన సంఘటనపై ఎస్‌పి అన్బురాజన్ ఆదేశాల మేరకు పట్టణ సిఐ హమీద్‌ఖాన్, ఎస్ఐలు రామకృష్ణ, ధరణిబాబులు గాలింపు చర్యలు చేపట్టి నిందితున్ని పట్టుకోవడం జరిగిందన్నారు. నిందితున్ని చాకచక్య ంగా పట్టుకుని అతని వద్ద వున్న ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్‌పి తెలిపారు.

అయోధ్య పూజిత అక్షింతలు గ్రామాలకు పంపిణీ

అయోధ్య అక్షింతలు ఊరేగిస్తున్న సేవా భారతి సభ్యులు

నల్లచెరువు, డిసెంబర్ 8, ప్రభాతవార్త:

మండలంలోని సేవా భారతి, విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శుక్రవారం అయోధ్య నుండి అక్షింతలు నల్లచెరువు మండలానికి చేరుకున్నాయి. భజన భక్త బృందాలు సేవా భారతి సభ్యులు కలిశాలతో అయోధ్య శ్రీరాముని శ్లోకాలతో భజనలు చేసుకుంటూ గ్రామంలో ఉరేగించారు. అనంతరం భక్త మార్కండేయ శివాలయానికి చేరుకొని వేదమంత్రాలతో పూజలు నిర్వహించి నల్లచెరువు మండలంలో గ్రామాలకు అయోద్య అక్షింతలను అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, సేవా భారతి భజన భక్త బృందాలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

మండలంలో బాబు షురిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం

ప్రజలకు వివరిస్తున్న జెడ్పిటిసి నాగభూషణంనాయుడు

నల్లచెరువు, డిసెంబర్ 8, ప్రభాతవార్త:

మండల కేంద్రంలో టిడిపి మాజీ జెడ్పిటిసి నాగభూషణ్‌నాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం బాబు షురిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. బూత్ కన్వీనర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో టిడిపి జెండా ఎగురవేయాలని, టిడిపి మేనిఫె స్టోను ప్రజల్లోకి తీసుకెళ్ళాలనీ, టిడిపి ప్రభుత్వాని గెలిపించుకోవాలని ప్రజలను కోరారు. టిడిపి ప్రభుత్వం అందించే పథకాలను గురించి క్లుప్తంగా ప్రజలకు అర్థమయ్యేలా వివరించారు. ఈ కార్యక్రమంలో దేవళం వేణు, టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

మిరపలో రసం పీల్చు పురుగుల నివారణకు చర్యలు

మిరప పంటను పరిశీలిస్తున్న అధికారులు

పుట్లూరు, డిసెంబర్ 8 ప్రభాతవార్త

మిరప పంటలో రసం పీల్చు పురుగుల నివారణకు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఉద్యాన సహాయ సంచాలకులు బివి నరసింహారావు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మండలంలోని శనగల గూడూరు గ్రామంలో సాగులో వున్న మిరప పంటలను ఆయన పరిశీలించి ప్రస్తుత పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు తెలియచేశారు. రసం పీల్చే పురుగుల నివారణకు సామూహింగా నీటి మరియు పసుపు రంగు అట్టలను ఎకరాకు 25 నుండి 50 వరకు అక్కడక్కడ అమర్చి పురుగు ఉధృతిని గమనించాలన్నారు. జీవశిలీంధ్ర నాశన ములు అయిన బవేరియా బగియాన 5 గ్రాములు, వర్టిసీలియం లెకాని 5 గ్రాములు మరియు పంచ గవ్య 30 మిల్లీలీటర్లు లీటర్ నీటిలో కలిపి ద్రావణాన్ని పిచికారి చేయాలన్నారు. పురుగు ఉధృతి ఎక్కువగా వున్నప్పుడు ఫిప్రోనిల్ 40-50 గ్రాములు, ఎసిటా మిప్రిడ్ 40-50 గ్రాములు, లేదా సయాంద్రి నిలి 240 మిల్లీలీ టర్లు లేదా ఇమిడాక్లోప్రిడ్ 50 గ్రాముల చొప్పున పిచికారి చేయాలన్నారు. అదేవిధంగా తెల్లదోమ నివారణకు 10000 పిపిఎం 2 ఎంఎల్ లేదా 5 శతం వేపగింజల కషాయాన్ని పిచికారి చేయాలన్నారు. దీనితో పాటు అసిటా మిప్రిడ్, థయో మిథాక్షోమ్, స్పైరోమప్పిన్, డైపెన్ థిరాన్ లాంటి మందులను పిచికారి చేసుకోవాలని ఆ యన తెలియ చేశారు. ఈ కార్య క్రమంలో ఎపిడి ఫజులున్నీ సాబేగం, ఉద్యాన అధికారిని శైలజ, గ్రామ రైతు భరోసా కేంద్రం అధికారి రామ లక్ష్మి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

మైన్స్ వద్దు - చందన గ్రామమే ముద్దు : గ్రామస్తులు

మైన్స్ వద్దని వ్యతిరేకిస్తున్న గ్రామస్తులు

యాడికి, డిసెంబర్ 8 ప్రభాతవార్త

మండలంలోని చందన గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో శుక్రవారం ఆర్డీఒ శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో గనుల అనుమతి కోసం నిర్వహించిన ప్రజాభిప్రాయసేకరణలో గ్రామస్తులు ముక్తకంఠంతో మా గ్రామానికి మైన్స్ వద్దని మా చందన గ్రామమే ముద్దు అంటూ ప్రజలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. పర్యావరణ ప్రజాభిప్రాయసేకరణలో భాగంగా వేర్వేరుగా ఒకే వేదికపై రెండు సర్వే నెంబర్లలో బిఎస్ఎస్ మినరల్స్ కామినేని శ్రీనివాసరావు యాజమాన్యంలో డోలమైట్ మైన్ 9.165 హెక్టార్లు, సర్వే నెంబర్ 728 మురళీకృష్ణ స్టోన్ సర్వే నెంబర్ 728 విస్తీర్ణం 10 హెక్టార్లు, ఉత్పత్తి 48.821 టిపిఎ చందన గ్రామ పంచాయతీకి సంబంధించి రెండు వేర్వేరు సర్వేనెంబర్లలో రెండు వేర్వేరు యాజామాన్యాలు అనుమ తులు కోరుతూ ఈ ప్రజాభిప్రాయసేకరణ జరిగింది. దీంతో రైతులు ముక్తకం ఠంతో మాకు గనులు వల్ల ఉపయోగం లేకపోగా పంటలకు విపరీత మైన దుమ్మూ, దూళి వాతావరణ కాలుష్యంతో తీవ్రంగా నష్టపోతామని గత గ్రామానికి చెందిన నిరుద్యోగులు కూడా ఉపాధి లేక వలసలు వెళుతు న్నా గత యాజమాన్యం పట్టించుకోలేదని గ్రామానికి మౌళిక వసతులు కూడా గతంలో గనుల యజమానులు పట్టించు కోలేదన్నారు. కావు నా గనులకు అనుమతులు తాము నిరాకరి స్తున్నట్లు ముక్తకంఠంతో తమ అభిప్రాయాన్ని తెలియచే శారు. ఈ కార్యక్రమంలో తహశీ ల్దార్ బాలమ్మ, ఆర్ఐ ఆనంద్‌బాబు, గ్రామ ప్రజలు రామాంజి నేయులు, రామ్మో హన్, రంగస్వామి, కృష్ణ, వెంకటరంగయ్య, చిన్నోడు, రామకృష్ణ, ఉపసర్ప ంచు ఛాయాదేవి, రైతులు పెద్దఎత్తున పాల్గొన్నారు. సిఐ శంకర్‌రెడ్డి, యా డికి, పెద్దవడుగూరు ఎస్ఐలు గురుప్రసాద్‌రెడ్డి, శ్రీనివాసులు పోలీసు బందోబస్తు చేపట్టారు.

ఆడుదాం - ఆంధ్ర క్రీడా సామాగ్రి పంపిణీ

క్రీడాసామాగ్రిని అందచేస్తున్న బొంబాయి రమేష్‌నాయుడు

యాడికి, డిసెంబర్ 8 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎంఎండిఒ సమావేశపు భవనంలో శుక్రవారం ఆడుదాం - ఆంధ్ర క్రీడా కిట్లను ఎంపిడిఒ లక్ష్మినారా యణ అధ్యక్షతన మండల కన్వీనర్ బొంబాయి రమేష్‌నాయుడు, ఉపసర్పంచు కాసా చంద్రమోహ న్‌లు సచివాలయం సిబ్బందికి పంపిణీ చేశారు. రాష్ట్రంలో ప్రతిభ గల క్రీడాకారులను గుర్తించి వారి క్రీడా సామర్థ్యాన్ని పసిగట్టి అలాంటి క్రీడాకారులను ప్రోత్సహించడమే లక్ష్యంగా సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆడుదాం - ఆంధ్ర పేరుతో క్రీడా సంబరాలకు శ్రీకారం చుట్టినట్లు వారు తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి వెంకటనాయుడు, ఎంఇఒ కాశెప్ప, ఇఒఆర్‌డి వెంకటేశ్వర్లు, ఎఒ నాగేశ్వర్‌రెడ్డి, కొట్టాలపల్లి ప్రసాద్‌రెడ్డి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో 63 వినతులు
బ-అర్జీలు స్వీకరించిన డిప్యూటి కలెక్టర్ సుధారాణి

అర్జీలు స్వీకరిస్తున్న డిప్యూటి కలెక్టర్ సుధారాణి

పుట్లూరు, డిసెంబర్ 8 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో డిప్యూటి కలెక్టర్ సుధారాణి పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. డిప్యూటి కలెక్టర్‌తో పాటు ప్రజల నుండి అర్జీలు స్వీకరించే కార్యక్రమంలో మండల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటి కలెక్టర్ ప్రజల నుండి 63 అర్జీలు స్వీకరించారు. ఇందులో రెవెన్యూకు సంబంధించి 39 అర్జీలు, వ్యవసాయశాఖకు సంబంధించి 3, వాటర్ సప్లైకి సంబంధించి 2, హెచ్ఎల్‌సికి సంబంధించి 2, పశుసంవర్థకశాఖకు సంబంధించి 1, పోలీసుశాఖకు సంబందించి 1 అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మోహన్‌కుమార్, జిల్లా, మండల అధికారులు పాల్గొన్నారు.

వివాహ, నిశ్చితార్థ వేడుకలకు హాజరైన సాయిప్రతాప్‌రెడ్డి

కార్యక్రమంలో పాల్గొన్న కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 8 ప్రభాతవార్త

అనంతపురంలో శుక్రవారం జరిగిన ఓ వివాహ వేడుకకు యువనాయకులు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా తాడిపత్రి పట్టణంలో జరిగిన వివాహ నిశ్చితార్థ వేడుకకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియచేశారు. ఆయన వెంట పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.

నివాళులు అర్పించిన కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి

నివాళులు అర్పిస్తున్న సాయి ప్రతాప్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 8 ప్రభాతవార్త

ఎంఎల్‌సి వై.శివరామిరెడ్డి సతీమణి ఉమా అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న తాడిపత్రి యువనాయకులు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి శుక్రవారం వజ్రకరూరు మండలం కొనకొండ్ల గ్రామంలోని వారి స్వగృహానికి చేరుకుని ఉమా భౌతికకాయంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు.

జగనన్నను మళ్లీ గెలిపించుకుందాం

కదిరి టౌన్, డిసెంబర్ 8 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి డా.వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ గెలిపించుకుందామని ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి ప్రజలను కోరారు. శుక్రవారం రూరల్ మండల పరిధిలోని ఎగువపల్లి గ్రామ సచివాలయ పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలనే కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అధికారం చేపట్టిన తర్వాత ప్రజలకు చేసిన మంచి కార్యక్రమాలను ప్రతి ఒక్కరికీ వివరించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని వైఎస్ఆర్‌సిపి నాయకులను ఉద్దేశించి తెలిపారు. మద్యవర్తం లేకుండా అర్హతే ప్రామా ణికంగా డిబిటి ద్వారా లబ్దిదారుల ఖాతాలకు నేరుగా జమా చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. నిరంతరం ప్రజా సంక్షేమానికి పాటుపడే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ గెలిపించుకోవాల్సిన బాద్యత మనందరిపై ఉందన్నారు. ప్రజా ప్రతినిధులు వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సిసి రోడ్డుకు భూమి పూజ

తనకల్లు, డిసెంబర్ 8, ప్రభాతవార్త:

మండల పరిధిలోని కోటూరు గ్రామంలో వైసిపి మండల కన్వీనర్ ఎద్దుల మధుసూదన్‌రెడ్డి, ఆసుపత్రి అభివృద్ధి కిమటీ చైర్మెన్ రాందేశాయిరెడ్డిల ఆధ్వర్యంలో శుక్రవారం నూతన సిసి రోడ్డుకు భూమి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

సంక్షేమ పథకాలతో అర్హులందరికి లబ్ది

పథకాలను వివరిస్తున్న సాయిప్రతాప్‌రెడ్డి

తాడిపత్రిరూరల్, డిసెంబర్ 8 ప్రభాతవార్త

సంక్షేమ పథకాలతో అర్హులందరికి లబ్ది చ

కలుషిత నీటితో ప్రజలకు తప్పని కష్టాలు.. కంపుకొడుతున్న కొట్టాలపేట బెస్తవీది

- కలుషిత నీటిని సేవించి పలువురికి అస్వస్థత

- చోద్యం చూస్తున్న అధికారులు.. నివారణ చర్యలు శూన్యం

పామిడి, డిసెంబర్ 08 ప్రభాతవార్త

గ్రామపంచాయతీ పరదిలోని కొట్టాలపేట, బెస్తవీధుల ప్రజలకు కలుషిత నీటి కష్టాలు తప్పటం లేదు. ఆయాకాలనీలు కంపుకొడుతుండగా డ్రైనేజీ నీరు కలుషి తమై త్రాగునీరు సరఫరా అవుతుండటం కారణంగా అనేకమంది రోగాల బారిన పడుతుండగా పలువురు వాంతులు, విరేచనాలతో అస్వస్థతకు గురై ప్రభుత్వా సుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం అనంతపురం అసు పత్రుల్లో వైద్యసేవలను పొందుతున్నారు. మురుగునీరు భూగర్భ పైప్‌లైన్ ద్వార మంచినీటితో కలిసిపోయి సరఫరా అవుతున్న నీరు ధుర్వాసన వెదజ ల్లుతోందని డ్రైనేజీ కాలువలు కంపుకొడుతూ దోమలు విజృంభి స్తున్నా యని నివారణ చర్యలు శూన్యంగా మారాయని వాపోతు న్నారు. ఇదిలా వుండగా ఆయాకాలనీలకు చెందిన అనేకమంది జ్వరాలు, ఒళ్ళు, కీళ్ళ నొప్పులతో పట్ట ణంలోని ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయిస్తూ చికిత్స చేయిం చుకుం టున్నట్లు తెలుస్తోంది. ప్రజలకు కనీస సౌకర్యాలను కల్పించి ప్రజారోగ్యాలను కాపాడా ల్సిన సంబందిత అధికారులు కార్యాలయానికే పరిమితమై చోద్యం చూస్తున్నా రన్న విమర్శలు వినిపిస్తున్నాయి. త్రాగునీరు కలుషితమై సరఫరా అవుతుం డటం, దోమలు విజృంభిస్తూ డ్రైనేజీ కాలువల నుండి తీవ్ర ధుర్వందం వెదజ ల్లుతుండటం కారణంగా మాకు కనీసం బోజనం చేయటానికి కూడా మనసు రావటం లేదని పరిస్థితి ఇలాగే కొనసాగితే పరిస్థితి ఇలాగే కొనసాగితే డెం గ్యూ, మలేరియా, టైఫాయిడ్, సీజనల్ వ్యాధులు ప్రభలే ప్రమా దముం దని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు కార్యాలయానికి పరిమితం కాకుండా ఆయాకాలనీల్లో పర్యటించి ప్రజలకు కనీస సౌకర్యాలను కల్పిస్తూనే లోపించిన పారిశుద్యాన్ని తొలగించి డ్రైనేజీ కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయిస్తూ దోమల నివారణకు ఫాగింగ్ చేపట్టి మురుగునీటి కాలువల్లో వేస్టుఆయిల్, ఆయిల్‌బాల్స్‌ను వేసి డ్రైనేజీ కాలువల్లో కలుషిత నీరు సరఫరా అవుతున్న పైప్‌లైన్ గుర్తించి వాటికి మరమ్మతులను చేపడుతూ స్వచ్ఛమైన నీటిని సర ఫరా చేస్తూ ప్రజారోగ్యాలను కాపాడాల్సిన అవసరం ఎంతైనావుంది.

21న వికలాంగుల దినోత్సవ కరపత్రాలు విడుదలచేసిన విహెచ్‌పిఎస్ నాయకులు

కూడేరు, డిసెంబర్ 8 ప్రభాతవార్త

అనంతపురం ఉమ్మడి జిల్లా కేంద్రం ఎన్జీఓ హోంలో ఈ నెల 21న వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జరిగే 64వ అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవంకు జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున తరలి రావాలని విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్ర దేశ్‌లో వికలాంగులు వృద్దులు పడుతున్న కష్టాలను మందకృష్ణ మాదిగ గుర్తించి వికలాంగుల కోసం వారి హక్కుల కోసం ఎన్నో పోరాటాలు చేశాడని ఆ పోరాటాల ద్వారానే నేడు వికలాంగులు 3వేలరూపాయలు పెన్షన్ పెంచాలని వికలాంగుల బ్యాక్లాగ్ పోస్టులను బర్తి చేయాలని జగనన్న కాలనీలలో వికలాంగులకు స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించి ఎటువంటి సూటి లేకుండా 5 లక్షల రూపాయల వరకు లోన్లు ఇవ్వాలని భూమిలేని వికలాంగులకు మూడు ఎకరాలు చొప్పున ఇవ్వాలని మో టర్ వైస్ వెహికల్ హర్హతగల వికలాంగుల అందరికీ ఇవ్వాలని ప్రతి వికలాంగుల కుటు ంబాలకు ఆంత్యోదయ కార్డులు ఇవ్వాలని ఉచిత విద్యుత్ లను ఎస్సీ, ఎస్టీ మాదిరిగానే ఇవ్వాలని చదువుకుం టున్న వికలా ంగుల విద్యార్థిని విద్యార్థుల అందరికీ ధరలకు అనుగుణంగా స్కాలర్షిప్స్ పెం చాలని ఎటువంటి విద్యార్హత లేకున్న వికలాంగులు పెళ్లి చేసుకుంటే మ్యారేజ్ ఇన్సెంటివ్ ఇవ్వాలని కొత్తగా దరఖాస్తు చేసుకున్న వికలాంగుల అం దరినీ పెన్షన్లు మంజూరు చేయాలని అదే విధందగా చదువుకున్న ప్రతి ఒక్కరికీ ఔట్‌సోర్సింగ్‌లో ఉద్యోగాలు కల్పించాలని మున్సిపాలిటీ నగరపాలక మండల కేంద్రాల్లో ప్రభుత్వాలకు సంబంధించిన షాపింగ్ కాంప్లెక్స్‌లలో వికలాంగులకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని, దేవాలయాలలో వికలాంగులకు ప్రత్యేక దర్శనాలు కోసం ప్రత్యేక ద్వారములను ఏర్పాటు చేయాల ని తదితర 37 డిమాండ్ల సాధన కోసం నిరంతరం వికలాంగుల పక్షాన పోరాటం చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విహెచ్ పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్నతో పాటు విహెచ్‌పి ఎస్ మండల అధ్యక్షులు శ్రీరాములు, ఎమ్మార్పిఎస్ మండల అధ ఏర్పా టు చేయాలని తదితర 37 డిమాండ్ల సాధన కోసం నిరంతరం వికలాంగుల పక్షాన పోరాటం చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పి ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్నతోపాటు విహెచ్‌పిఎస్ మండల అధ్యక్షులు శ్రీరాములు, ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షులు పాలీశ్వరయ్య, ఉపాధ్య క్షులు ఆంజినేయులు, మండల నాయకులు సింగంపల్లి రామాంజినేయులు కదిర ప్ప, నాగిరెడ్డిపల్లి ఎర్రిస్వామి శేఖర్ రామాంజి, సిద్దప్ప తదితరులు పాల్గొని వికలాంగుల దినోత్సవానికి సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు.

కరపత్రాలు విడుదల చేస్తున్న విహెచ్‌పిఎస్ నాయకులు

సంక్షేమం...అభివృద్ధి....వైఎస్సార్‌సిపితోనే సాధ్యం

పేదల జీవితాల్లో మరిన్ని వెలుగులు నిండాలంటే సిఎంగా జగనన్నే కొనసాగాలి.

వై ఏపి నీడ్స్ జగన్‌లో ప్రజాప్రతినిధులు.

అనంతపురం రూరల్,డిసెంబర్ 08 ప్రభాతవార్త:

రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి రెండు వైఎస్సార్‌సిపితోనే సాధ్యమని మండల కన్వీనర్ గోవిందరెడ్డి, ఎంపిపి వరలక్ష్మి ఈశ్వరయ్య,వైఎస్ ఎంపిపి చియ్యేడు కృష్ణారెడ్డి,సర్పంచ్ శీలక శారద ఆదినారాయణరెడ్డి, ఏడిసిసి బ్యాం క్ డైరెక్టర్ జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం అనంత రూరల్ మండలం కాటీగానికాల్వ సచివాలయంలో వై ఏపి నీడ్స్ జగన్ అనే కార్యక్రమం నాయ కులు నిర్వహించి వైఎస్సార్‌సిపి జెండాను ఎగరవేశారు. అనం తరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పేదల జీవితాల్లో మరిన్ని వెలుగులు నిండాలంటే మరోసారి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థ ఏర్పాటు ద్వారా4 లక్షల ఉద్యోగా లు భర్తీ చేసి జగన్‌మోహన్‌రెడ్డి యువతకు అండగా నిలిచారన్నారు. పాదయాత్రలో ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేసి తన విశ్వసనీయత ఏమిటో జగన్‌మోహన్‌రెడ్డి చూపారన్నారు. కుల,మత, పార్టీలు చూడకుండా ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత తమ ప్రభుత్వానిదేన్నారు. గతంలో టిడిపి పాలనలో చంద్రబాబునాయుడు చేసిన మోసాలు మాత్రమే మనకు సాక్ష్యంగా నిలుస్తున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో ఉప ్రరపల్లి సర్పంచ్ సావిత్రి శ్రీనివాసులు, పంచాయితీ కార్యదర్శి సర్దార్‌వలి, సచివాలయ కన్వీనర్లు,గృహ సారధులు, సర్పంచులు, ఎంపిటిసిలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కాటీగానికాల్వలో ఏపికి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహిస్తున్న నాయకులు

గ్రామంలో పర్యటిస్తున్న ప్రజాప్రతినిధులు

నానో యూరియాను రైతులు ఏ విధంగా వాడుకోవాలి అవగాహన కార్యక్రమం

రాప్తాడు, డిసెంబర్ 8 ప్రభాతవార్త

మండల పరిధిలోని బండమీద పల్లి గ్రామంలో జరిగిన వికసిత్ భారత్ సంకల్ప యాత్రకు కేంద్రం నుంచి వచ్చిన సలహాదారులు సచ్చేంద్రకుమార్ పట్నా యక్ వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రోగ్రాంలో పాల్గొనడం జరిగింది. ముఖ్యంగా వ్యవసాయ శాఖ సంబంధించి పిఎం.కిసాన్ లబ్దిదా రులు మాట్లాడడం జరిగింది. అదే విధంగా వ్యవసాయ శాఖలో భూ సార పరీక్ష చేసి రైతులకు భూసార పరీక్షా పత్రాలను అందజేయడం జరిగింది. నానో యూరియాను రైతులు ఏ విధంగా వాడుకోవచ్చు రైతులకు ఏ విధంగా ఉపయోగకరంగా ఉంటుంది.

అదే విధంగా నానో డిఏపి గురించి కూడా రైతులకు చెప్పడం జరిగింది. కిసాన్‌డ్రోన్ ద్వారా మందు పిచికారి చేయడం వలన రైతు లకు ఏ విధంగా ప్రయోజనకరంగా ఉంటుందని ప్రదర్శన పూర్వకంగా రైతు లకు చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్ర సలహాదా రుడు సచ్చే ంద్రకుమార్ పట్నాయక్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం నుంచి వ్యవసాయ శాఖ తరుపున వచ్చే విధంగా పథకాలను ఏ విధంగా పొంద వచ్చును. ఎవరు అర్హులు అనే విధానాన్ని క్లుప్తంగా ప్రజలకు వివరిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ జిల్లా వ్యవసాయ అది.కారి ఉమా మహేశ్వరి, అనంత పురం డివిజన్ (రెగ్యులర్) అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ రవి, ఆర్డిఓ ఎంపిడిఓ సాల్మన్‌రాజ్, ఎమ్మార్వో ముని వేలు, మండల వ్యవసాయ అధికారి శేఖర్‌రెడ్డి, ఏఈఓ రంజిత, వ్యవ సాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న అధికారులు

ఆర్‌బికేలో రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉంచాం

మండల వ్యవసాయా శాఖ అధికారిని సాయిలక్ష్మి.

అనంతపురం రూరల్,డిసెంబర్ 08 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలంలోని ఆర్‌బికే కేంద్రాలల్లో రైతులకు అన్నీ రకాల ఎరువులు అందుబాటులో ఉన్నాయని రూరల్ మండల వ్యవసాయ అధికారిని సాయిలక్ష్మి పేర్కొన్నారు.శుక్రవారం కృషి భవనంలో అనంత రూరల్ మండల స్థాయి వ్యవసాయ సలహ మండలి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రబీ పంటల నమోదు కార్యక్రమం ప్రారంభమైందని రైతులు అందరు వీటీ ఉపయోగించు కోవాలన్నారు.

అలాగే వర్షా భావ పరిస్థితులు వల్ల మొట్ట ప్రాంతాంలోని రైతులు 2023 లో సాగుచేసిన పంటలకు ఇన్స్పట్ సబ్సీడి ప్రణాళికలు తయారుచేసి వాటీ పంపడం జరిగిం దని పంపిణీ లిస్ట్‌ను ఆర్‌బికేల్లో ఉంచడం జరిగిందని రైతులందరు పేర్లను ,పంట విస్థర్ణను సరిచూసుకో వాలన్నారు. అలాగే ఆర్‌బికేలో రైతులకు అవసరమైన అన్నీ రకాల ఎరువులు అందుబాటులో ఉంచడం జరిగిం దని రబీ సీజన్‌లో పంటలు సాగుచేసి రైతులు తప్ప కుండా ఎరువులు తీసుకో వాలన్నారు.ఈ కార్యక్రమంలో సలహమండలి సభ్యులు రామసుబ్బారెడ్డి, పరమేష్ నాయక్, శివారెడ్డి, ఏఈఓలు మురళీకృష్ణ, అలేఖ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వ్యవసాయాధికారిని సాయిలక్ష్మి.

సాయివిజ్ఞాన్ పాఠశాలలో సాయుధ దళాల పతాక దినోత్సవము కొరకు విరాళ సేకరణ

అనంతపురం న్యూటౌన్,

డిసెంబర్ 8 ప్రభాతవార్త

స్థానిక 3వ రోడ్డులో ఉన్న సాయి విజ్ఞాన్ పాఠశాలలో సాయుధ దళాల పతాక దినోత్సవము కోసం విరాళాలను సేకరించడం జరిగింది. ఇందులో పాఠశాల డైరెక్టర్లు సి.కరుణాకర్ బాబు, ఎం.పి.శ్రీనివాసులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.లావణ్యరామ్ పాల్గొని తమ వంతు విరాళాలను సమర్పించడం జరిగింది. ఆలాగే ఈ కార్యక్రమంలో విద్యార్థులు చక్కగా పాల్గొని విళాలను సేకరించడం జరిగింది. విద్యార్థులు తమ, తల్లిదండ్రులకు సాయుధ దళాల పతాక దినోత్సవము గురించి వివరించి వారి నుంచి తమ వంతు విరాళాలను అందజేసేలా చెప్పారు. అలాగే విద్యార్థులు రహదారిలో వెళ్లే వారికి సాయుధ దళాల గురించి చెప్పి వారి నుంచి కూడా విరాళాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను, తల్లదండ్రులను పాఠశాల యాజమాన్యం, అధ్యాపక బృందం అ భినందించడం జరిగింది.

విరాళాలను సేకరిస్తున్న దృశ్యం

గురుకులాల్లో ఎలాంటి అక్రమాలు జరగలేదు

- అసత్య ప్రచారాలు చేస్తున్న వారిపై ఎస్పీకి ఫిర్యాదు చేశాము

- డిసిఓ మురళీకృష్ణ వెల్లడి

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 8 ప్రభాతవార్త

సోషల్ మీడియాలో వచ్చిన వీడియో ఆధారంగా, కొర్రపాడు గురుకులంలో ఈ నెల 4న సమ గ్ర విచారణ చేయడం జరిగిందని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గురుకులాల ఉమ్మడి జిల్లా కోఆర్డి నేటర్ మురళీ కృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విచారణలో వీడియో లేదా ఫోటోలో చూపిన వాహనము లోనివి గురుకులంలో జూన్ 2023లో (6నెలల క్రితం) విద్యార్థులకు ఉపయోగపడని గత సంవత్సరపు పాత పుస్తకాలు తీసుకెళ్తున్న వాహనం అని, వాటిని గురుకులంలోని హెచ్‌కెసి కమిటీ ఆమోదంతోనే కొటేషన్ ప్రకార ము, అమ్మడం జరిగిందని తెలిపారు. సోషల్ మీడియాలో తప్పుగా ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీటిపై సదరు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఈ నెల 7న జిల్లా ఎస్పీకి ఫిర్యాదు కూడా చేయడం జరిగిందన్నారు.

డిసిఓ మురళీకృష్ణ

పిల్లిగుండ్ల కాలనీలో జోరుగా అభివృద్ధి పనులు

గడప గడప రూ.20 లక్షలు,రూ.20 లక్షలు పంచాయితీ నిధులతో సిసి రోడ్డు ఏర్పాటు, మండల కన్వీనర్ కె.రాధమ్మ ధనుంజయయాదవ్.

అనంతపురం రూరల్, డిసెంబర్ 08 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం కక్కలపల్లికాలనీ పంచాయితీ పిల్లిగుండ్ల కాలనీలో అభివృద్ధి పనులు జోరుగా సాగుతున్నాయి. అభివృద్ధి పనులో భాగంగా పిల్లిగుండ్ల కోటర్స్‌లో రూ.20 లక్షల గడప గడప నిధులు అదే విధంగా రూ.20 లక్షలు పంచాయితీ నిధులతో 400 మీటర్లు సిసి రోడ్లు, మొత్తం 40 లక్షల నిధులతో కాలనీలో సిసి రోడ్డు ఏర్పాటుకు భూమి పూజ చేయడం జరిగిందని మండల కన్వీనర్ కె.రాధమ్మ ధనుంజయయాదవ్,ఉప సర్పంచ్ ఇమామ్‌బీ, వైకాపా నాయకులు,వార్డు సభ్యులు, కార్యకర్తలతో కలిసి అభివృద్ధి పనులకు శ్రీకారం చూట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సహాయ సహకరాలతో కక్కలపల్లి కాలనీ పంచాయితీ పిల్లగుండ్ల కోటర్స్ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తు రూ.20 లక్షలు గడప గడప నిధులు,అదే విధంగా రూ.20లక్షలు పంచాయితీ నిధులతో మొత్తం రూ.40 లక్షలతో దాదాపుగా 400 మీటర్లు సిసిరోడ్డు ఏర్పాటు చేసి కాలనీ ప్రజలకు ఎటువంటీ ఇబ్బందులు కలుగకుండా కోట ర్స్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి బాటలో నడిపించడం జరుగుతుం దన్నారు. రాబోయే రోజులల్లో ఎమ్మెల్యే సహాయ సహకరాలతో పిల్లిగుండ్ల కాలనీని మరింత అభివృద్ధి బాటలో ముందుకు తీసుకపోవ డానికికృషిచే స్తామన్నారు. ఈకార్యక్రమంలోవార్డు సభ్యులు సుకుమార్, కవితబాయి, పచివాలయ కన్వీనర్లు రమేష్,మైఖేల్,నాయకులు రామాంజి,సుభాహన్, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పిల్లిగుండ్ల కాలనీలో సిసి రోడ్డు ఏర్పాటుకు భూమి పూజ చేస్తున్న దృశ్యం

రుణాలు మాఫీ చేసిన పత్రాలు ఇవ్వడం లేదు

- హక్కుల కోసం ఉద్యమాలకు సిద్ధం కండి : సాకే హరి

అనంతపురం న్యూటౌన్,

డిసెంబర్ 8 ప్రభాతవార్త

దళితులకు భూ పంపిణీ చేశామని గొప్పలు చెప్పుకునే వారు వారికి పూర్తి హక్కులు కల్పించడంలో అన్యాయం చేస్తు న్నారని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసి రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి మండి పడ్డారు. శుక్రవారం దామోదర్ సంజీవయ్య భవన్‌లో పొందిన దళితులతో సాకే హరి మాట్లాడు తూ.. దళితులను భూ యాజమాన్యాలు చేయడానికి భూమి కొనుగోలు పథకం ద్వారా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 2931 మంది లబ్దిదారులను ఎంపిక చేసి 498213 వేల ఎకరాల పంపిణీ చేసిందన్నారు. 2007 సంవత్సరం వైఎస్.రాజశేఖర్‌రెడ్డి దళితులకు లక్ష రూపాయలు లోపల రుణమాఫీ మాఫీ చేయడంతో భూమి కొనుగోలు పథకానికి సంబంధించిన లబ్దిదారులకు మొత్తం రుణమాఫీ జరిగిందని తెలిపారు. లేదంటే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి దళిత భూ బాధితులను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసి నాయకులు ఆలూరు గంగాధర్, వెంకటేష్, రామకృష్ణ, భూ బాధజతులు కొల్లప్ప, వీరేష్, రామాంజినేయులు, నల్లప్ప, గోవిందు, రుద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

పత్రాలను చూపుతున్న దృశ్యం

ఇన్‌పూట్ సబ్సీడీ జాబితాను ఉన్నతాధికారులకు నివేదించాం

- ఏపబి సమావేశంలో గుత్తి ఏడిఏ వెంకటరాముడు

మాట్లాడుతున్న ఏఓ లీనా వసుంధర

ఈ-క్రాఫ్ బుకింగ్‌ను పరిశీలి స్తున్న గుత్తి ఏడిఏ వెంకటరాముడు

పామిడి, డిసెంబర్ 08 ప్రభాతవార్త

2023 ఖరీఫ్ సీజన్‌కు సంబ ంధించి రైతుల ఇన్‌పూట్ సబ్సీడీ జాబితాను ఉన్నతాధికారులను నివేదించినట్లు గుత్తి ఏడిఏ వెంకటరాముడు పేర్కొన్నారు. పట్టణ ంలోని రైతు భరోసా కేంద్రంలో శుక్రవారం మండల వ్యవసాయ అధికారిణి లీనా వసుంధర ఆద్వర్యంలో ఏఏబి సమావేశాన్ని నిర్వ హించారు. ఈసందర్భంగా గుత్తి ఏడిఏ వెంకటరాముడు మాట్లాడుతూ ఈ-పంట నమోదు, ఈ-క్రాఫ్ బుకింగ్‌ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ ఇదేక్రమంలో ఆర్బీకే సిబ్బంది రైతులు సాగు చేసిన పంట పొలాల్లో ఈ-పంట నమోదు, ఈ-క్రాఫ్ బుకింగ్‌ను త్వరితగతినా పూర్తి చేయాలని ఆదేశించారు. 2023 ఖరీఫ్ సీజన్‌కు సంబందించి మండలానికి చెందిన 6657 మంది రైతులకు ఇన్‌పూట్ సబ్సీడీ జాబితాను తయారు చేసి ఉన్నతాధికారులకు పంపించటం జరిగిందన్నారు, మండల వ్యవసాయ అధికారిణి లీనా వసుంధర మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల ద్వార ప్రభుత్వం రైతులకు అందిస్తున్న వ్యవసాయ పథకాలను తెలియజేశారు. భారత్ సంకల్ప యాత్ర, కేంద్ర, రాష్ట్ర కల్పించే లబ్ది గురించి, సాయిల్ హెల్త్ కార్డులు, డ్రోన్ ద్వార పంటలకు మందుల పిచికారి, నానో యూరియా, యూరియా డిఏపి గురించి వివరించారు. అనంతరం రైతు బాషా తన పొలంలో సాగు చేసిన వేరుశెనగ పంటకు రభీ ఈ-పంట నమోదును గుత్తి ఏడిఏ వెంకటరాముడు, మండల వ్యవసాయ అధికారిణి లీనా వసుంధర పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఏఈఓ శ్రీనివాసరావు, ఎంఐఓ సావిత్రమ్మ, ఆర్బీకే సిబ్బంది రామాంజనేయులు, వాలంటరీ మస్తాన్, రైతులు ప్రభాకర్‌రెడ్డి, కుళ్ళాయప్ప, రఘు, హనుమంత్‌రెడ్డి, మహమ్మద్‌ఖాన్, లక్ష్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల మానవత్వం

కిడ్నీ బాధితునికి ఆర్థిక సాయం

అనంతపురం, డిసెంబరు 8, ప్రభాతవార్త ప్రతినిధి

అనంతపురం జిల్లా పోలీసులు మానవత్వం చూపారు. సాటి మహిళా కానిస్టేబుల్ కిడ్నీలు ఫెయిల్ అయ్యి మార్పిడి కోసం ఇబ్బంది పడుతుండటాన్ని గుర్తించి కానిస్టేబుల్ నుంచి జిల్లా ఎస్పీ అన్బురాజన్ వరకు ఆర్థిక తోడ్పాటు అందించారు. ఇలా సేకరించిన 7.70 లక్షల రూపాయలను కిడ్నీ బాధితురాలైన ఎస్సీ, ఎస్టీ సెల్ మహిళా కానిస్టేబుల్ కుళ్లాయమ్మకు ఎస్పీ చెక్కు రూపంలో అందజేశారు. కిడ్నీ మార్పిడి విజయవంతంగా చేయించుకోవాలని తెలిపారు. మానత్వంతో డబ్బు అందజేసిన ప్రతి ఒక్కరినీ ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ విజయభాస్కర్‌రెడ్డి, డిసార్టి సిఐ విశ్వనాథచౌదరి, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోకనాథ్, తదితరులు పాల్గొన్నారు.

బాధితురాలికి చెక్కును అందజేస్తున్న ఎస్పీ అన్బురాజన్

జిల్లా పోలీసు స్పోర్ట్స్, గేమ్ మీట్ ప్రారంభం

స్పోర్ట్స్, గేమ్‌ను ప్రారంభిస్తున్న ఏ.ఆర్. అదనపు ఎస్పీ

అనంతపురం, డిసెంబరు 8, ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లాలో ఎస్పీ కెకె ఎన్ అన్బురాజన్ ఆదేశాల మే రకు జిల్లా పోలీసు స్పోర్ట్స్, గేమ్ మీట్ శుక్రవారం ప్రారంభ మ య్యింది. సబ్ డివిజనల్ జట్ల మ ధ్య క్రికెట్ మ్యాచ్‌లు జరిగాయి. ఉదయం కళ్యాణదుర్గం, అనం తపురం జట్ల మధ్య 20 ఓవర్ల క్రికెట్ మ్యాచ్ నిర్వహిం చారు. వీటిల్లో అనంతపురం సబ్ డివిజ నల్ పోలీసు జట్టు విజయం సాధి ంచింది. సాయంత్రం అనంతపురం రూరల్, గుంతకల్లు పోలీసు సబ్ డివిజన్ల జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. గుంతకల్లు డివిజన్ జట్టు విజయం సాధించి ంది. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్.అదనపు ఎస్పీ ఎ.మనుమంతు, ఏ.ఆర్ డీఎస్పీ మునిరాజు, ఆర్ఐలు హరికృష్ణ, రాముడు, తదితరులు పాల్గొన్నారు.

రబి పంట నమోదు చేసుకోండి ఎంపీపీ సునీత,జడ్పిటీసీ భాస్కర్

బుక్కరాయసముద్రం,

డిశంబర్ 8 ప్రభాతవార్త

రబి సాగులో పంటలు సాగుచేసిన రైతులు ఆయా గ్రామాల రైతుభరోసా కేంద్రాల్లో పంట నమోదుచేసుకోవాలని ఎంపీపీ సునీత,జడ్పిటీసీ నీలం భా స్కర్ అన్నారు.శుక్రవారం బుక్కరాయ సముద్రం మండల కేంద్రంలోని మండల వ్యవసాయాదికారి కార్యాలయంలో వ్యవసాయ సలహా మండలి సమా వేశం అధ్యక్షులు పెద్దకొండయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమాని కి ముఖ్యఅథితులుగా వారు హాజరైనారు. ఈ సందర్భంగ వారు మాట్లడుతూ రైతు సోదరులు అందరు రబిలో వేసిన పంటలను ఇక్రాఫ్ ద్వారా రైతుభరోసా కేంద్రంలో నమోదు చేసుకోవాలన్నారు.ఇ క్రాఫ్ చేయించు కోవడం వల్ల పంట నష్ట పరిహారం వచ్చేఅవకాశం ఉందన్నారు.మద్దతు ధర అమ్ముకోవడానికి అవకాశం ఉంటుందన్నారు.వచ్చే ఖరీఫ్‌సాగుకు రైతుకలు అవసరమైన యాంత్రి కరణ పరికారాలు ఏమి అవసరమో గ్రామాల వారీగా వివరాలు సేకరించాలని రైతుభరోసాకేంద్రాల ఇన్‌చార్జులను కోరారు. అనంతరం వ్యవసాయాదికారి శ్యామ్‌సుందర్‌రెడ్డి మాట్లడుతూ గత ఖరీలో పంట నష్టపోయిన రైతుల జాబితాను ఉన్నతఅధికారులకు సమర్పించామని నాలుగు కోట్లపదిహేను లక్షలకు వేరుశనగ,కంది,ప్రత్తి, జొన్న,మొక్క జొన్న, ఆముదం పంటలకు నష్ట పరిహారం కొరకు ప్రతిపాదనలు పంపామన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామ్‌గోపాల్,ఎంపీటీసీలు,గ్రామ సర్పంచులు వ్యవసాయశాఖ సిబ్బంది తదితిరులు పాల్గొన్నారు.

మాట్లడుతున్న ప్రజాప్రతినిదులు

పంట పెట్టి నష్టపోయిన రైతులకు ఎకరాకు 50వేలు నష్టపరిహారం చెల్లించాలి

బుక్కరాయసముద్రం,

డిశంబర్ 8 ప్రభాతవార్త

పంటలు పెట్టి నష్టపోయిన రైతులకు ఎకరాకు 50వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని రైతుసం ఘం ఆధ్వర్యంలో శుక్రవారం మండల డిప్యూటీ తహశీల్దార్, మం డల వ్యవసాయశాఖ అదికారి శ్యామ్ సుందర్‌రెడ్డికి వినతి పత్రం అంద జేశారు. అనం తరం వారు మాట్లడుతూ అనంతపురం జిల్లాలో వర్షాభావం వల్ల మెత్తం పంటలన్నీ కూడ ఎండిపోవడం జరిగింది. ప్రభు త్వం స్కేల్ ఆఫ్ ఫైసాన్స్ ప్రకారం నష్ట పరిహారం ఇవ్వాలని పంట పెట్టినష్ట పోయిన రైతులకు ఎకరాకు 50వేల రూ పాయలు ఇవ్వాలని ,కౌలు రైతులు ఆదుకొని నష్టపరిహారం వారికే ఇవ్వాలని, బ్యాంకుల్లో ఉన్నటు వంటి రైతుల రుణాలను మాఫిచేయాలని మండలంలో కరువు సహాయక చర్యలు చేపట్టాలని అదికారులను కోరారు.ఈ కార్యక్రమంలో పండ్ల తోట రైతుసంఘం జిల్లాకార్యదర్శిలు వెంకటకొండ, శ్రీనివాసులు,రైతు సంఘం జిల్లా కమిటి సభ్యులు సంజీవరెడ్డి,వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు పుల్లయ్య, సిఐటియు మండల కార్యదర్శి నాగేంద్ర తది తిరులు పాల్గొన్నారు.

వ్యవసాయాదికారి శ్యామ్‌సుందర్‌రెడ్డి కి విన